94406 62699 www.rajadhanivartalu.com rajadhanivartalu rajadhaniv RNI No. APTEL 2015/ 66622 స్థాపితం : 2015 Postal Regd No: GTR/84/2019-21

'MEDIA IMPACT ON PRESENT DAY EDUCATION'
పై టాపిక్‌తో త్వరలో మీముందుకు 'రాజధాని వార్తలు' 4వ వార్షికోత్సవ ప్రత్యేక సంచిక రానుంది. ఈ సంచికలో భాగస్వామ్యం అయ్యేందుకు సంప్రదించండి.
బోస్ : 94406 62699,
రాజ్ : 98480 89624,
కె.ఆర్ : 92477 28864

# రాజధాని వార్తలు
RAJADHANI VARTALU

మీరు తప్పకుండా.. తల్లిదండ్రులవుతారు
సంతానరాహిత్యంతో బాధపడుతున్న కుటుంబాల్లో పసిపిల్లల చిరునవ్వులు చిందించిన సక్సెస్‌ఫుల్ డాక్టర్
Dr. DWIBHASHYAM KASI VISHWANATH TEJASWI B.A.M.S
ఆంధ్రప్రదేశ్‌లో ప్రఖ్యాతిగాంచిన చింతలూరు ఆయుర్వేద ఫార్మసీ వైద్యులు
Ph : 90329 90138, 93939 90138
e mail:dr.d.vishwanath@gmail.com
AYYAPPA AYURVEDIC SYNDICATE
opposite balaji temple, Seethammadhara, Visakhapatnam

అమరావతి సంపుటి : 5 సంచిక : 5 పేజీలు 4 వెల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వార పత్రిక సోమవారం 18 - ఆదివారం 24 నవంబర్, 2019
Amaravati Volume : 5 Issue : 5 Pages 4 Rate : 2.00 ANDHRA PRADESH CAPITAL'S FIRST TELUGU WEEKLY Monday 18- Sunday 24 November, 2019

వివరాలు 3లో...

ఆత్మబలమే ఆమె ఆయుధం

వివరాలు 4లో...

అయోధ్య తీర్పుపై సందేహాలు

రాజధాని వార్తలు
దినపత్రికలో పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టలు కావలేను
సంప్రదించండి - 94406 62699

# ప్రపంచంతో పోటీ పడే స్థాయికి ఎదగాలి : సీఎం

- ఇంగ్లీష్ మీడియంతోనే భవిష్యత్తు
- ఇంగ్లీష్‌తో పాటు తెలుగుకూ ప్రాధాన్యం
- త్వరలో మదర్సా బోర్డు ఏర్పాటు
- అబుల్ కలాం జయంతి వేడుకలో సీఎం జగన్

**రాజధాని వార్తలు, విజయవాడ :** ప్రపంచంతో పోటీ పడే స్థాయికి మన పిల్లలు ఎదగాలని, అది ఒక్క ఇంగ్లీష్ మీడియం పాఠశాలలతోనే సాధ్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. **పేదరికం నుంచి బయటపడాలి అంటే చదువు చాలా ముఖ్యమని, తమ ప్రభుత్వంలో చదువుకు అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామని సీఎం వ్యాఖ్యానించారు.** దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు విజయవాడలో ఘనంగా జరిగాయి. విజయవాడలో సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో సీఎం వైఎస్ జగన్ పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ.. అబుల్ కలాం జయంతిని 2008లో మైనార్టీ వెల్ఫేర్ డేగా నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అధికారికంగా నిర్వహించారని గుర్తుచేశారు. విద్యాసంస్థల అభివృద్ధి కోసం అబుల్ కలాం ఆజాద్ చేసిన కృషి ఎనలేనిదని అన్నారు. 1947 నుంచి 1958 వరకు మౌలానా విద్యాశాఖ మంత్రిగా విశేష సేవలు అందిచారని కొనియాడారు. అనేక విద్యా సంస్థలను పునాది వేసినట్లు చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా సీఎం ప్రసంగిస్తూ.. ప్రజాసంకల్ప యాత్రలో పేదరికంను, వెనుకబాటును అతి దగ్గరగా చూశానని అన్నారు. దీనంతటికీ కారణం పిల్లలకు నాణ్యమైన విద్యలేకపోవడమే పేర్కొన్నారు.

**మీ పిల్లలు ఏ పాఠశాలలో చదవుతున్నారు..**

'2011 జనాభా లెక్కల ప్రకారం మన రాష్ట్రంలో నిరక్షరాస్యత 33శాతం. దేశంలో 27శాతం ఉంది. దేశ సరాసరి కంటే చాలా వెనుకబడి ఉన్నాం. ఈ దారిద్ర్యం పోవాలి అంటే పిల్లలకి ఉన్నత విద్యను అందించాలి. ఒక దీపం గదికి వెలుగునిస్తే.. చదువుల దీపం కుటుంబానికి, దేశానికి వెలుగునిస్తుంది. ప్రపంచంతో పోటీ పడే స్థాయికి మన పిల్లలు ఎదగాలి. అది ఒక్క ఇంగ్లీష్ మీడియం పాఠశాలలతోనే సాధ్యం. దానికి అనుగుణంగానే ప్రభుత్వం ఇటీవల ఓ జీవోను విడుదల కూడా చేసింది. కార్యాచరణ కూడా రూపొందించింది. కానీ ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు, ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, సినీనటుడు పవన్‌కల్యాన్ వంటి వారు చాలా దారుణంగా మాట్లాడారు. పేదవాడికి ఇంగ్లీషు మీడియం ఎందుకని చులకన చేశారు. ఈ సందర్భంగా వారందరికి నేను సవాలు విసురుతున్నా.. చంద్రబాబు కుమారుడు, మనవడు ఏ మీడియంలో చదువుతున్నారు?. పవన్ కల్యాన్ కుమారులు ఏ మీడియంలో చదువుతున్నారు?. పిల్లలకి మంచి చదువులు ఇవ్వకపోతే వారి భవిష్యత్తు అగమ్యగోచరంగా మారుతుంది. పిల్లలకి ఉన్నత చదవులు అందించాలని అనే సంకల్పంతో ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంటోంది. దానిపై ప్రతిపక్ష నాయకులు బుదరజల్లడం నిజంగా దారుణం.

మన పిల్లలకు చదువు చెప్పకపోతే దేశం నష్టపోతుంది. చదువు కోసం ఏ పేదింటిలో కూడా అప్పులపాలు రాకుండా ఉండాలి. ఆ దిశగా అడుగులు వేస్తునే డిసెంబర్ నెలాఖరులో గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాం. నవంబరు 14న స్కూళ్లలో నాడు-నేడు కార్యక్రమం మార్పు కోసం శ్రీకారం చుడుతున్నాం. నేడు స్కూళ్లు ఎలా ఉన్నాయని చూపిస్తాం. ప్రతి స్కూల్‌లోనూ బాత్‌రూం, నీళ్లు, బ్లాక్‌బోర్డు, పర్నీచర్, ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు ఉండాలి. ప్రతి స్కూల్‌కు పెయింటింగ్ ఉండాలి.



వచ్చే సంవత్సరం మొదలు ప్రతి సంవత్సరం ప్రభుత్వ స్కూళ్లను ఇంగ్లీష్ మీడియం చేస్తూ, తెలుగు, ఉర్దూ బాషను తప్పని సరి చేస్తాం. మీడియం మాత్రం ఇంగ్లీష్ చేస్తాం. 1 నుంచి 6వ తరగతి వరకు పూర్తిగా ఇంగ్లీష్ మీడియం చేస్తాం. తరువాత సంవత్సరం 7, ఆ తరువాత 8, 9, 10 ఇలా ఏటేటా ఇంగ్లీష్ మీడియం చేస్తాం.

**మదర్సా బోర్డు ఏర్పాటుకు ఆదేశాలు**

డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా ఇక్కడికి వచ్చే ముందు.. మదర్సాల గురించి ఆలోచించాలని కోరారు. ఇందుకోసం మదర్సా బోర్డు ఏర్పాటు చేయాలని మంత్రికి ఆదేశాలు జారీ చేస్తున్నాం. అక్కడి పిల్లలకు కూడా మోడ్రన్ ఎడ్యుకేషన్ తీసుకురావాలి. ఉర్దూ, ఖురాన్‌లో రాణిస్తునే మరో వైపు ఇంగ్లీష్ చదువులు చదివేలా రెండు బ్యాలెన్స్ చేస్తూ అమ్మఒడి పథకాన్ని వాళ్ల వద్దకు కూడా తీసుకువెళ్తాం.

**మార్చి నుంచి వైయస్ఆర్ పెళ్లి కానుక**

గతంలో పెళ్లి కానుక చంద్రబాబు పెట్టారు. ఈ పథకం ఆగిపోయింది. నవంబర్ 2018 నుంచి ఈ పథకం తెరమరుగు అయ్యింది. చంద్రబాబు పథకాలు ఏ ఒక్కటి కూడా అమలు కాలేదు. కొంచెం టైం ఇస్తే మార్చిలో వైయస్ఆర్ పెళ్లి కానుక తీసుకువస్తాం. గతంలో చంద్రబాబు ఇచ్చిన దానికంటే వైయస్ఆర్ పెళ్లి కానుక రెట్టింపు చేస్తూ రూ.1 లక్ష ఇస్తాం. మౌజమ్, మౌలానాలకు గౌరవవేతనాలు పెంచి ఇస్తాం. దీనికి కొంచెం సమయం ఇవ్వమని కోరుతున్నాను. మసీదుల సంఖ్య పెంచుతాం. ఇస్తామన్న రూ.15 వేలు ఇచ్చి తీరుతామని తెలియజేస్తున్నా. మీ అందరి చల్లని దీవెనలు, ఆశీస్సులు ఉండాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నా' అని అన్నారు.

## అసెంబ్లీ శీతాకాల సమావేశాలు
### స్పీకర్ తమ్మినేని సీతారాం వెల్లడి

**రాజధాని వార్తలు, అమరావతి :** ఏపీ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు డిసెంబర్ 2వ తేదీ నుంచి ప్రారంభమయ్యే అవకాశం ఉందని స్పీకర్ తమ్మినేని సీతారాం చెప్పారు. సమావేశాలు 10 నుంచి 15 రోజులపాటు జరిగే అవకాశం ఉందన్నారు. అసెంబ్లీ కార్యకలాపాల్లో ఐటీ సేవల



వినియోగంపై చర్చించేందుకు ఢిల్లీలో జరిగిన ప్రిసైడింగ్ అధికారుల సమావేశంలో స్పీకర్ పాల్గొన్నారు. అనంతరం ఏపీ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఏపీ అసెంబ్లీ

- మిగతా 2 లో

## సీఎస్‌గా బాధ్యతలు స్వీకరించిన నీలం సాహ్ని



**రాజధాని వార్తలు, అమరావతి :** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్)గా నీలం సాహ్ని నియమిస్తూ బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న సీసీఎల్‌ఏ నీరబ్‌కుమార్ ప్రసాద్‌ను ఆ బాధ్యతల నుంచి


- మిగతా 2 లో

## చలనచిత్రాభివృద్ధి సంస్థ చైర్మన్‌గా విజయచందర్



**రాజధాని వార్తలు, అమరావతి :** ఏపీ రాష్ట్ర చలనచిత్ర, టీవీ, థియేటర్ అభివృద్ధి కార్పొరేషన్(ఏపీఎస్‌ఎఫ్‌టీవీటీడీసీ) చైర్మన్‌గా విజయచందర్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులిచ్చింది. కరుణామయుడు సినిమాతో విజయచందర్ సుప్రసిద్ధులు. ఆయన చాలా కాలం నుంచి వైసీపీ పార్టీకి మద్దతిస్తున్నారు.

## ఎన్‌ఆర్‌ఐ హాస్పిటల్‌లో నూతన సంస్కరణలు



**రాజధాని వార్తలు, అమరావతి :** ఇటీవల ఎన్‌ఆర్‌ఐ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండర్‌గా డాక్టర్ టి. నాగేశ్వరరావు బాధ్యతలు స్వీకరించారు. హాస్పిటల్‌లో మౌలిక సదుపాయాలు, హస్పిటల్ ప్రాంగణం, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాటానికి పలు నూతన సంస్కరణలను ప్రవేశపెట్టారు. రోగుల అవసరాలను, వారికి సమయానికి చికిత్స అందించేట్లటు పలు మార్పులను చేపట్టారు. హాస్పిటల్‌కు రోగులతో పాటు వచ్చే బంధువులు సహకరించాలని ఆయన కోరారు. ముఖ్యంగా అత్యంతవసర సేవలను అందించే విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని తెలిపారు.

## వైఎస్ఆర్ నవశకం - సంక్షేమ పథకాల ప్రత్యేక డ్రైవ్ : సిఎస్



**రాజధాని వార్తలు, అమరావతి :** రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి నవరత్నాల్లో భాగంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు సాచ్యురేషన్ విధానంలో అర్హులైన ప్రతి లబ్దిదారునికి అందేలా ఆయా పథకాలకు లబ్దిదారుల గుర్తింపునకై వైఎస్ఆర్ నవశకం పేరిట ప్రత్యేక డ్రైవ్ ను నిర్వహించనున్నట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీలం సాహ్ని వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం అమరావతి సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో ఈ అంశంపై వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ ఈనెల 20వ తేదీ నుండి డిశంబరు 20వ తేదీ వరకూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక సర్వే క్యాంపెయిన్ ను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈనెల రోజుల క్యాంపెయిన్ లో భాగంగా గ్రామ,వార్డు వాలంటీర్లు వారి పరిధిలోని ప్రతి ఇంటికీ వెళ్ళి ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించిన లబ్దిదారుల గుర్తింపు ప్రక్రియ కింద సర్వే చేపట్టి రోజువారీ సర్వే వివరాలను గ్రామ,వార్డు సచివాలయాలకు అందజేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు సాట్యురేషన్ విధానంలో అర్హుడైన ప్రతి వ్యక్తికి అందించాలన్నదే ఈసర్వే లక్ష్యమని సిఎస్ స్పష్టం చేశారు. ఈనెల రోజుల కాలంలో ప్రతి గ్రామ వాలంటీర్ వారి పరిధిలో

- మిగతా 2 లో

## స్మార్ట్‌సిటీగా మారుస్తాం : బొత్స



**రాజధాని వార్తలు, అనంతపురం :** అనంతపురం నగరాన్ని స్మార్ట్సిటీగా మారుస్తామని మున్సిపల్ శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ప్రకటించారు. ఇంఛార్జి మంత్రి హోదాలో నుంచి అనంతపురం జిల్లాలో పర్యటిస్తున్న మంత్రి బొత్స మంగళవారం ఉదయం అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంతవెంకట్రా మిరెడ్డితో కలిసి అనంత నగరంలో విస్తృతంగా పర్యటించారు. ఈ క్రమంలో బిండెలకాలనీ, ఎస్సీ కాలనీ, గుత్తి రోడ్డు ప్రాంతాల్లో పర్యటించిన మంత్రి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు అంతర్జాతీయ కంపెనీలు



**రాజధాని వార్తలు, అమరావతి :** రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు పెట్టడానికి పలు అంతర్జాతీయ సంస్థలు ముందుకొస్తున్నాయని పరిశ్రమలు, వాణిజ్యం, ఐటీ శాఖ మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రానికి తరలివచ్చిన

- మిగతా 2 లో

## 2020 హజ్ యాత్రకు దరఖాస్తు ఆహ్వానం?
### - డిప్యూటీ సి.ఎం. అంజద్‌బాషా



వార్త 2 లో

## ఆంగ్ల విద్య కూడా అవసరం: స్వరూపానందేంద్ర స్వామీజీ



**రాజధాని వార్తలు, అన్నవరం :** ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం ప్రవేశ పెడుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై విశాఖ శ్రీ శారదా పీఠం పీఠాధిపతి శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహా స్వామీజీ హర్షం వ్యక్తం చేశారు. అన్నవరంలో స్వామీజీ మాట్లాడుతూ.. ఏపీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి తీసుకున్న ఈ నిర్ణయానికి తన ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. భావితరాలు ముందుకు ఎదగడానికి ఇంగ్లీష్ ఎంతో అవసరమని.. దీంతో సామాన్య, పేద ప్రజల పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఉన్నత స్థాయిలో రాణిస్తారని అభిలాషించారు. నేడు బతకడానికి, బతుకుదెరువుకు ఇంగ్లీష్ అవసరం ఉందని.. లేదంటే దేశ, విదేశాల్లో ఉన్న మన తెలుగు బిడ్డలు రాణించడం కష్టమవుతుందని.. ఎలా బతుకుతారనే సందేహం వెలిబుచ్చారు. ఇంగ్లీష్ కారణంగానే ఏపీ, తెలంగాణకు చెందిన వారు ఎందరో దేశ, విదేశాల్లో ఉన్నత స్థాయిలో ఉన్నారని అన్నారు. అయితే అమ్మా అని పిలవడానికి తెలుగు కావాలని, తెలుగు మన కన్నతల్లి వంటిదని అభిప్రాయపడ్డారు. అటువంటి మన తెలుగు భాషను పరిరక్షించుకోవాలని కాంక్షించారు.

## ఎమ్మెల్యే ఆర్కే వినూత్న ఆలోచన

వార్త 2 లో

# రాజధాని వార్తలు కలం

# ఆలోచించండి

రోజురోజుకూ ప్రజలు చూసే ప్రసారా మాధ్యమాల్లో తిట్లపురాణాలు వినిపిస్తున్నాయి. టివిలలో పెట్టే చర్చల్లో పాల్గొనే వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు, విషయ పరిజ్ఞానం ఉన్న నిష్ణాతులు వాదోపవాదాలు చేసే సమయంలో అనవసరమైన మాటలు మాట్లాడటం, ఒకరినొకరు తిట్టుకొవడం జరుగుతుంది. అనాలోచితనంగా మాట్లాడటం, ఏ మాత్రం ఓర్పు, సహనం పాటించకుండా ప్రత్యర్థులపై మాటల తుటాలు దోర్లిస్తున్నారు. అంతేకాకుండా ఇంకొంచం ముందుకుపోయి తిట్ల పురాణాలు వినిపిస్తున్నారు. బిగ్గరగా అరవడం చూస్తుంటే చాలా ఏబ్బెట్టుగా ఉంటోంది. ఒకసారి ఒకరే మాట్లాడాలి తప్ప ఇద్దరు లేక ముగ్గురు ఒకేసారి మాట్లాడటం మనం చూస్తున్నాం దీంతో వారు ఏం మాట్లాడుతున్నారో వాళ్ళకే గాకా వీక్షకులకు కూడా అర్థంకావడంలేదు.

తమ వాదనలను వినిపించే అవకాశాన్ని కోల్పోతూ వీక్షకులు అసహ్యించుకునేలా చేస్తున్నారు. ఇది ఏ మాత్రం సబబుకాదు. తమ వాదనలను ఆధారాలతో చెప్పడం, నేర్పుగా వినిపించడం చేయాలి. తమ విషయ పరిజ్ఞానాన్ని పెంచుకుని మాటలను నెమ్మదిగానే పదునుపెట్టి చెప్పాలి. అప్పుడే వీక్షకులు వింటారు. ఆలోచిస్తారు కూడా. నిజంగా ఎదుటి వ్యక్తి తమకు అన్యాయం చేశారానుకుంటే కోర్టులు చట్టాలు ఉన్నాయి. వ్యాజ్యం వేసుకోవచ్చు. అంతేగాని వ్యక్తిగత దూషణలు చేయకుడదు.

బాధ్యత మరచి ఇష్టానుసారంగా మాట్లాడితే ప్రజలు ఏ మాత్రం ఇష్టపడరు. అంతేకాకుండా పారదర్శకతను తమ వాదనలతో వినిపించాలి. విమర్శలు చేయవచ్చు. ఆచారణత్మక విమర్శలు చేయాలి తప్ప ఎదుటివారిని ఇరకాటంలో పెట్టే ఆలోచన చేయకుంటే మంచిది. ప్రజలు హర్షిస్తారు. సద్విమర్శలతో ప్రజా సంక్షేమం కోరే నాయక గణం తామో కాదో తమ వాదనలతో వినిపించాలి. అంతేగాని అధికారం లేదని ప్రభుత్వంపై తప్పడు వాదనలు, అమలుచేయలేని కొండంత పథకాల గురించి విమర్శలు చేయటంతో తమ ఉనికిని తామే కోల్పోయే ప్రమాదముంది.

అలాగే ప్రచార మాధ్యమాలు కూడా కొన్ని నియమనిబంధనలు పాటించి తమ దగ్గరకు వచ్చే, మాట్లాడే ప్రతినిధులకు కఠినతరమైన నియమ నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలి. ఎవరైనా అతిక్రమిస్తే తమ ప్రచార మాధ్యమాలలో మాట్లాడే అవకాశాన్ని ఇవ్వకూడదు. దీనివల్ల కొంతలోకొంతైనా వీక్షకులకు విషయ పరిజ్ఞానం తెలుస్తుంది. వాళ్ళు కూడా ఆలోచిస్తారు. ప్రజలకు మేలు జరుగుతుంది. ప్రభుత్వ పథకాలను ఎలా వాడుకోవాలో తెలుస్తుంది. ఇంకా ఎన్నో విషయాలు విద్యార్థులు కూడా నేర్చుకునే అవకాశముంటుంది. ఒక్క మాటలో చెప్పాలంటే మన పురోగతి మనం చేసే పనుల మీద, మాట్లాడే విషయాల మీద, ఆచరించే భావలమీద ఆధారపడి ఉంటుందనటంలో ఏ మాత్రం అతిశయోక్తి కాదు. ప్రచార మాధ్యమాల్లో మాట్లాడే ప్రతినిధులు ఒకసారి ఆలోచించండి.

**తనకోపమే తన శత్రువు**
**తన శాంతమే తనకు రక్ష దయ చుట్టంబౌ**
**తన సంతోషమె స్వర్గము**
**తన దు:ఖమె నరక మండ్రు తథ్యము సుమతీ!**

## అసెంబ్లీ శీతాకాల సమావేశాలు

(మొదటిపేజీ తరువాయి)

కార్యకలాపాల కంప్యూటరీకరణ మూడు దశల వరకు పూర్తయిందని, పూర్తి డిజిటలైజేషన్‌కు సంబంధించిన ప్రతిపాదనలను డిసెంబర్ 17లోపు కేంద్రానికి పంపాలని సమావేశంలో నిర్ణయించామన్నారు. వచ్చే నెల 15 నుంచి 21 వరకు డెహ్రాడూన్‌లో స్పీకర్ల సదస్సు జరగనుందని, ఇటీవల కంపాలలో జరిగిన పలు దేశాల స్పీకర్ల సమావేశంలో చేసిన తీర్మానాల అమలుపై ఈ సదస్సులో చర్చిస్తారని చెప్పారు. దీనికి సంబంధించి అస్సాం అసెంబ్లీ స్పీకర్ చైర్మన్‌గా, తాను సభ్యుడిగా మొత్తం ఏడుగురితో కూడిన సబ్‌కమిటీని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా నియమించారని తెలిపారు. రాజీనామా చేయకుండా పార్టీ ఫిరాయిస్తే అనర్హత వేటు తప్పదన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తనకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చినట్టు చెప్పారు. టీడీపీ నుంచి సస్పెన్షన్‌కు గురైన ఎమ్మెల్యే వల్లభనేని వంశీ విషయమై మీడియా ప్రశ్నించగా.. ఆ ఎమ్మెల్యేను ఇక ఇండిపెండెంట్‌గా పరిగణించవచ్చని స్పీకర్ తమ్మినేని సీతారాం చెప్పారు.

## సీఎస్‌గా బాధ్యతలు స్వీకరించిన నీలం సాహ్ని

(మొదటిపేజీ తరువాయి)

రిలీవ్ చేసింది. 1984 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన నీలం సహాని ఏపీ కేడర్ అధికారి. డిప్యుటేషన్‌పై కేంద్ర సర్వీసులకు వెళ్లారు.


కేంద్ర సామాజిక న్యాయం, సాధికార శాఖ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న నీలం సాహ్ని రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థన మేరకు ఆ విధుల నుంచి రిలీవ్ చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం విదితమే. రాష్ట్ర కేడర్‌కు చెందిన ఐఏఎస్‌లలో సీనియర్ అయిన ఆమెను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా రాష్ట్ర సర్కారు నియమించింది. జూన్ 20, 1960న జన్మించిన నీలం సాహ్ని వచ్చే ఏడాది జూన్‌లో పదవీ విరమణ చేయనున్నారు. రాష్ట్ర విభజన తర్వాత ఓ మహిళా ఐఏఎస్ అధికారి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కావడం ఇదే తొలిసారి.

## 'ప్రతిపక్షాల ఆరోపణల్లో వాస్తవం లేదు'

వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పృధ్వీరాజ్



**రాజధాని వార్తలు, విజయవాడ :** వరద ఉధృతి కారణంగానే ఇసుక అందుబాటులో లేకుండా పోయిందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎస్వీబీసీ చైర్మన్ పృధ్వీరాజ్ అన్నారు. ఇసుక రీచ్‌లో ఉన్న వాస్తవ పరిస్థితులను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. నిబంధనలను అతిక్రమించి టీడీపీ నేతలు ఇసుకను అక్రమంగా దోచేశారని విమర్శించారు. 90 రోజుల నుంచి కృష్ణానది వరద ప్రవహిస్తోందన్నారు. 'పవన్ కల్యాణ్ లాంగ్‌మార్చ్, చంద్రబాబు దీక్షలో కేవలం రాజకీయం కోణమే ఉందని' పృధ్వీరాజ్ ఆరోపించారు. ఇసుకపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. వరదల కారణంగానే ఇసుక కొరత ఏర్పడిందని ప్రజలందరికీ తెలుసునన్నారు. దీనిపై చంద్రబాబు, పవన్ రాద్ధాంతం చేయటం పద్ధతి కాదని హితవు పలికారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో ఇసుక ర్యాంప్‌లకు రోడ్లు వేసారు కానీ, గ్రామాల్లో ప్రజల కోసం రోడ్లు వేయలేదని ఎద్దేవా చేశారు. ఇసుక కొరతకు గత ప్రభుత్వమే కారణమని.. ఈ దోపిడీని భరించలేకే ప్రజలు టీడీపీకి 23 సీట్లు ఇచ్చారని ఎద్దేవా చేశారు.



# రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు అంతర్జాతీయ కంపెనీలు

- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి మేకపాటి
- తొమ్మిది భారీ ప్రాజెక్టులకు సూత్రప్రాయ ఆమోదం



**రాజధాని వార్తలు, అమరావతి:** రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు పెట్టడానికి పలు అంతర్జాతీయ సంస్థలు ముందుకొస్తున్నాయని పరిశ్రమలు, వాణిజ్యం, ఐటీ శాఖ మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రానికి తరలివచ్చిన పరిశ్రమల జాబితాను కొత్త ఏడాదికల్లా ప్రజల ముందు ఉంచేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలనుసారం సచివాలయంలోని మంత్రి చాంబర్‌లో అధికారులతో సమీక్ష నిర్వహించారు. జూన్ నుంచి అక్టోబర్ వరకు ఐటీ, పరిశ్రమలరంగ ప్రగతి పరిశీలించారు. అనంతరం మంత్రి మేకపాటి మాట్లాడుతూ.. **గడిచిన ఐదు నెలల్లో 12 భారీ ప్రాజెక్టులకు ప్రతిపాదనలు రాగా వీటిలో తొమ్మిదింటికి సూత్రప్రాయ ఆమోదం తెలిపినట్లు చెప్పారు.** నవంబర్ 18న ముఖ్యమంత్రి వద్ద జరిగే సమీక్షలో ఈ ప్రాజెక్టులపై తుది నిర్ణయం తీసుకుంటామన్నారు.

రాష్ట్రానికి భారీగా ప్రాజెక్టులు వస్తుంటే కొన్ని పత్రికలు, ప్రతిపక్ష నేతలు పెట్టుబడులు వెళ్లిపోతున్నాయంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కాగా, ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ అధికారం చేపట్టాక రూ. 14,515 కోట్ల విలువైన తొమ్మిది ప్రాజెక్టులు ఉత్పత్తి ప్రారంభించాయని, వీటి ద్వారా 17,702 మందికి ఉపాధి లభించిందని, మరో 20 మెగా ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయని సమీక్షలో అధికారులు మంత్రికి తెలిపారు. చిత్తూరు జిల్లాలో వివిధ దశల్లో ఆగిపోయిన ఆరు ప్రాజెక్టులకు మరింత సమయం ఇస్తే 20 వేల మందికి ఉపాధి లభిస్తుందని పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి రజత్ భార్గవ్ మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఐటీ ప్రమోషన్స్‌కు సంబంధించి ప్రత్యేక ఈవెంట్ క్యాలెండర్‌ను విడుదల చేయాలని ఆ శాఖ నిర్ణయించింది.

ఎలక్ట్రానిక్స్ విభాగాన్ని తిరిగి పరిశ్రమల శాఖలోకి తీసుకొచ్చే విషయంపై కూడా సమీక్షలో చర్చించారు. ముఖ్యమంత్రి దృష్టికి మీ సేవ ఉద్యోగుల సేవలు తీసుకెళ్లేందుకు, గ్రామ సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థతో వారిలో ఏర్పడ్డ భయాందోళనలను తొలగించేందుకు ఉన్న మార్గాలను అన్వేషించాలని అధికారులను మంత్రి కోరారు. ఈ సమీక్షలో ఐటీ శాఖ ముఖ్య కార్యదర్శి కోన శశిధర్, ప్రత్యేక కార్యదర్శి సుందర్, ఏపీ టీఎస్ ఎండీ నంద కిశోర్, డైరెక్టర్ (ఐ.టీ ప్రమోషన్స్) ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**టీసీఎల్ సమస్య పరిష్కరిస్తాం..**

చైనాకు చెందిన టీసీఎల్ కంపెనీ ప్రతినిధులు సమీక్షకు ముందు మంత్రిని కలిసి చిత్తూరు జిల్లా వికృతమాల వద్ద ఏర్పాటు చేయనున్న టీవీ అసెంబ్లింగ్ యూనిట్ ప్రాజెక్టు పురోగతిని వివరించారు. విద్యుత్, నీటి, రవాణా వంటి మౌలిక వసతుల్లో సమస్యలను పరిష్కరించాల్సిందిగా కోరారు. దీనిపై స్పందించిన మంత్రి మేకపాటి.. సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి 10 రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. **రూ. 2,200 కోట్లతో 139 ఎకరాల్లో టీసీఎల్ ఈ యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది.**

# ఇంగ్లీషు బోధన ల్యాబ్‌లు..

**రాజధాని వార్తలు, ఇంటర్‌నెట్ డెస్క్ :** విద్యా శాఖ అధికారులు కూడా ఈ అంశంపై మరికాస్త వివరణ ఇచ్చేందుకు ప్రయత్నించారు. ఇంగ్లీషులో బోధన ప్రారంభించేందుకు ముందుగా తెలుగు మీడియం స్కూళ్లలో పని చేస్తున్న ఉపాధ్యాయులందరికీ తగిన శిక్షణ ఇస్తామని ఒక అధికారి చెప్పారు. తెలుగునుంచి ఇంగ్లీషుకు ఉన్నట్లుండి మార్పు తీసుకురామని, దశలవారీగానే దీన్ని అమలు చేస్తామని, కొత్త పద్ధతికి అలవాటయ్యేందుకు టీచర్లకు, విద్యార్థులకు తగినంత సమయం కల్పిస్తామని విద్యాశాఖ అధికారి వివరించారు.

రాష్ట్రంలో పంచాయితీరాజ్, మునిసిపల్, ప్రభుత్వ పాఠశాలలతో సహా 44,000 తెలుగు మీడియం ప్రాథమిక పాఠశాలలున్నాయి. వీటిలో 4,000 పాఠశాలలు తెలుగు, ఇంగ్లీషు మీడియంలో పాఠాలను చెప్పడంలో విజయం సాధించాయి. అయితే రాజకీయ పక్షాలు, ఉపాధ్యాయ సంఘాలు, యూనియన్లు ప్రభుత్వ నిర్ణయం పట్ల అభ్యంతరం వెలుబుచ్చుతున్నాయి. ప్రతి విద్యార్థి తన మాతృభాషలో చదవటం హక్కు. ప్రాథమిక విద్యకు చాలా ప్రాధాన్యత ఉంది. ప్రాథమిక విద్య మాతృభాషలోనే సాగితే విద్యార్థి ఉత్తమంగా సిద్ధపడతాడు. మరి ప్రభుత్వం తెలుగు మీడియం విద్యార్థులలో ఇంగ్లీషును ఎందుకు రుద్దుతోంది? ఇంగ్లీష్ మీడియం మంచి ఫలితాలను ఇస్తుందనే గ్యారంటీ లేదు. ప్రభుత్వం తన ఆదేశాన్ని ఉపసంహరించుకునే అంతవరకు మేం నిరసనను కొనసాగిస్తాం.

తెలుగు మీడియం టీచర్లందరికీ శిక్షణ ఇవ్వడానికి రాష్ట్రంలో సంఖ్యాపరంగా తగినంతమంది ఇంగ్లీషు టీచర్లు లేరు. కాబట్టి ప్రభుత్వం నిర్ణయం సరైంది కాదు అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యాయుల యూనియన్ అధ్యక్షుడు జోసెప్ సుధీర్ బాబు చెప్పారు. కాగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేనాధిపతి పవన్ కల్యాణ్, బీజేపీ నేత లంకా దినకర ప్రసాద్ కూడా ప్రభుత్వ నిర్ణయాన్ని విమర్శించారు. **దీంతో ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థిస్తూ సోమవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రకటన చేశారు. దారిద్ర్యాన్ని నిర్మూలించాలంటే విద్యార్థులు ఉద్యోగాలు పొందాలి. అందుకే బోధనా మాధ్యమంగా ఇంగ్లీషుకు ప్రాధాన్యం ఉంది. జాతీయ నిరక్షరాస్యతా రేటు 27 శాతంగా ఉంటే రాష్ట్ర నిరక్షరాస్యతా రేటు 33 శాతంగా ఉంటోంది. అందుకే ప్రాథమిక విద్యపై దృష్టి పెట్టాలి. కాబట్టే 1వ తరగతి నుంచి 6వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియంలోనే బోధన సాగించాలని నిర్ణయించాం. ఇది పోటీ ప్రపంచంలో మన పిల్లల స్థాయిని పెంచుతుంది అని జగన్ పేర్కొన్నారు**

**గోవిందరెడ్డి ఉప్పలపాటి**
**వైయస్సార్ సిపి సిడ్నీ విభాగం, ఆస్ట్రేలియా**

# వైఎస్ఆర్ నవశకం - సంక్షేమ పథకాల ప్రత్యేక డ్రైవ్ : సిఎస్

(మొదటిపేజీ తరువాయి)

ప్రతిరోజు కనీసం 5 ఇళ్లు, వార్డు వాలంటీర్లు రోజుకు 10 ఇళ్ళకు మించకుండా సందర్శించి వివిధ పథకాలకు లబ్దిదారుల గుర్తింపునకై నిర్దిష్ట ప్రిపాపులేటెడ్ డేటాసీట్ సర్వే ఫార్మ్ లో సర్వే చేయాల్సి ఉంటుందని చెప్పారు. వారికి గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు సహకారం అందించి రోజువారీగా వాలంటీర్ల నుండి సర్వే డేటా సేకరించి ఎండిఓలు, మున్సిపల్ కమీషనర్లకు సమర్పించాలని ఆదేశించారు. ఎండిఓలు, మున్సిపల్ కమీషనర్లు వారి పరిధిలోని వాలంటీర్లు ప్రతి ఇంటినీ సర్వే చేసే విధంగా చర్యలు తీసుకోవడంతోపాటు ఈ సర్వే ప్రక్రియ సక్రమంగా జరిగేలా పర్యవేక్షణ చేయాలని సిఎస్ ఆదేశించారు. అంతేగాక సేకరించిన డేటాను గ్రామ/వార్డు సచివాలయం స్థాయిలోను లేదా మండల, మున్సిపల్ స్థాయిలోగాని సకాలంలో కంప్యూటరీకరించేందుకు ఎండిఓలు, మున్సిపల్ కమీషనర్లు చర్యలు తీసుకునేలా కలెక్టర్లు తగిన ఆదేశాలు జారీ చేయాలని చెప్పారు. ముఖ్యంగా నూతన బియ్యం కార్డు, వైయస్సార్ పెన్షన్ కానుక కార్డు, వైయస్సార్ ఆరోగ్య శ్రీ కార్డు, జగనన్న విద్యా దీవెన మరియు జగనన్న వసతి దీవెన కార్డుల పంపిణీకి లబ్దిదారుల గుర్తింపునకై ప్రతి ఇంటికీ వెళ్ళి అర్హులైన లబ్దిదారులను గుర్తించాల్సి ఉందని సిఎస్ నీలం సాహ్ని పేర్కొన్నారు. అలాగే ఏడు ఇతర సంక్షేమ పథకాలైన వైయస్సార్ మత్స్యకార భరోసా, వైయస్సార్ నేతన్ననేస్తం, వైయస్సార్ సున్నా వడ్డీ పథకం, అమ్మఒడి, ట్రైలర్లు, రజకులు, నాయీ బ్రాహ్మణుల షాపులు, వైయస్సార్ కాపు నేస్తం, ఇమామ్స్, మౌజంలు, పాస్టర్లు, అర్చకులకు సంబంధించిన లబ్దిదారులను గుర్తించేందుకు ప్రత్యేక సర్వే క్యాంపెయిన్లో చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. అయితే వైఎస్ఆర్ సున్నా వడ్డీ పథకం, వైఎస్ఆర్ నేతన్న నేస్తం, ఇమామ్స్, మౌజంలు, పాస్టర్లు, అర్చకులకు గౌరవవేతనానికి సంబంధించి ఇప్పటికే సంబంధిత శాఖల వద్ద అవసరమైన డేటా అందుబాటులో ఉన్నందున వాటిపై సర్వే నిర్వహించాల్సిన అవసరం లేదని సిఎస్ కలెక్టర్లకు స్పష్టం చేశారు.

జిల్లా స్థాయిలో జిల్లా రిసోర్సు పర్సన్లను ఏర్పాటు చేసి వారి ద్వారా మండల, మున్సిపల్ స్థాయి రిసోర్సు పర్సన్లకు శిక్షణ ఇచ్చేలా మరలా వారు గ్రామ, వార్డు వాలంటీర్లకు శిక్షణ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని సిఎస్ నీలం సాహ్ని కలెక్టర్లను ఆదేశించారు. అంతేగాక మండల,మున్సిపల్ స్థాయి రిసోర్సు పర్సన్లకు ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించాలని చెప్పారు. వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులతో సూపర్ వైజరీ బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నెలరోజుల్లో సర్వే ప్రక్రియ పూర్తయ్యాక ఎండిఓలు, మున్సిపల్ కమీషనర్లు శాఖలవారీ, పథకాల వారీగా ముసాయిదా లబ్దిదారుల జాబితాను రూపొందించి గ్రామ, వార్డు సచివాలయాల్లో ఆ జాబితాను ప్రదర్శించాలని చెప్పారు. వాటిపై 3 రోజుల్లోగా అభ్యంతరాలుంటే స్వీకరించి తదుపరి ఎండిఓలు, మున్సిపల్ కమీషనర్లు గ్రామ,వార్డు సభలు నిర్వహించి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి అర్హులైన లబ్దిదారుల తుది జాబితాను రూపొందించి శాశ్వత సోషల్ ఆడిట్ కింద తుది జాబితాను ఆయా గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రదర్శించి ఉంచాలని సిఎస్ నీలం సాహ్ని పేర్కొన్నారు.

ఈ వీడియో సమావేశంలో ఆయా శాఖలకు సంబంధించిన పథకాలకు లబ్దిదారుల గుర్తింపునకు సంబంధించిన అర్హతలు ఇతర మార్గదర్శకాల గురించి ఆయా శాఖల కార్యదర్శులు వివరించారు. ఈ వీడియో సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మరియు సిసిఎల్ఏ నీరబ్ కుమార్ ప్రసాద్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికల వలవన్, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు,తదితర అధికారులు పాల్గొన్నారు.

# 2020 హజ్ యాత్రకు దరఖాస్తు ఆహ్వానం?

- దరఖాస్తు చేయడానికి గడువు డిశంబర్ 5తో ముగుస్తుంది
- డిప్యూటీ సి.ఎం. అంజద్‌బాషా

**రాజధాని వార్తలు, అమరావతి :** ఉపాధి కోసం చేసే ప్రయాణం ఒకటైతే, వినోదం కోసం పర్యటించడం మరొకటి. ఈ రెండు రకాల ప్రయాణాల్లో అవసరాలు, కోరికలు మనిషిని ప్రేరేపిస్తాయి. కేవలం అల్లాహ్ కోసం తనపై అల్లా విధించిన ఫర్జ్‌ను నెరవేర్చడానికి చేసే ప్రయాణమే హజ్‌యాత్ర. హజ్ ప్రయాణమంతా ఆరాధనే. ఆర్థికస్థోమత ఉంటే హజ్ యాత్ర చేయడం తప్పని సరి ఈ విషయం మతపెద్దలు స్థానిక మసీదుల్లో చెప్పాలని, కొంత మంది కేవలం ఉమ్రా యాత్రతో సరిపెట్టుకుంటున్నారని, హజ్ యాత్ర ఆవశ్యకత గురించి ప్రసంగించాలని మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి, డిప్యూటీ సి.ఎం. విజ్ఞప్తి చేశారు. 2020 హజ్‌యాత్రకు ఈ రోజు వరకు రాష్ట్రం నుంచి 1,785 మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నారు.

జిల్లాల వారీగా వివరాలు ఇలా వున్నాయి. అనంతపూర్ జిల్లా నుంచి 203, చిత్తూర్ 247, ఈస్ట్‌గోదావరి 42, గుంటూరు 191, కడప 242, కృష్ణా 153, కర్నూల్ 380, నెల్లూరు 131, ప్రకాశం 76, శ్రీకాకుళం5, విశాఖపట్నం 62, విజయనగరం 16, వెస్ట్‌గోదావరి 37.

ముస్లింలలో వున్న పేదరికం కారణంగానే మన రాష్ట్రం నుంచి ఆశించిన స్థాయిలో దరఖాస్తులు రావడం లేదని డిప్యూటీ సి.ఎం. అభిప్రాయపడ్డారు. **సంవత్సర ఆదాయం మూడు లక్షల కంటే తక్కువగా వున్నవారికి 60 వేల రూపాయలు, మూడు లక్షల కంటే ఎక్కువ ఉన్నవారికి 30 వేల రూపాయలు ఆర్థికసహాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సి.ఎం. తెలిపారు.** విజయవాడ గన్నవరం విమానాశ్రయం నుంచే హజ్ యాత్రకు వెళ్ళే అవకాశం ఈ ఏడాది నుంచి వచ్చిందని ఆయన తెలిపారు. విజయవాడనుంచి వెళ్ళే యాత్రికులకోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడానికి హజ్ కమిటీ సిద్ధంగా వుంది. రాష్ట్రప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహకారాన్ని వినియోగించుకొని హజ్ యాత్రకు సిద్ధం కావాలని మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి, డిప్యూటీ సి.ఎం. అంజద్‌బాషా విజ్ఞప్తి చేశారు.

**ఆన్ లైన్‌లో దరఖాస్తు నింపడానికి డిశంబర్ 5వ తేదీతో గడువు ముగియనుంది.** కాబట్టి వెంటనే హజ్ యాత్రకు దరఖాస్తు చేసుకోవాలని మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి, డిప్యూటీ సి.ఎం. అంజద్‌బాషా మరోసారి పిలుపునిచ్చారు.

# ఎమ్మెల్యే ఆర్కే వినూత్న ఆలోచన



**16 లక్షల రూ. స్వంత ఖర్చులతో జ్యూట్ సంచులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఆర్కే**

**రాజధాని వార్తలు, మంగళగిరి :** ప్లాస్టిక్‌ను విడనాడి..పర్యావరణాన్ని కాపాడుకుందామని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణా రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఆయన మంగళగిరి మిద్దె సెంటర్‌లో ఉచితంగా తన స్వంత ఖర్చులతో రూ.16 లక్షల విలువ చేసే జ్యూట్ చేతి సంచులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంగళగిరిని ప్లాస్టిక్ రహిత మంగళగిరిగా తీర్చిదిద్దుకుందామని ప్రజలకు సూచించారు. ప్లాస్టిక్ సంచుల వాడకం మానేసి.. జ్యూట్ సంచులను మాత్రమే ఉపయోగించాలని కోరారు. పర్యావరణ పరిరక్షణకు అంతా కృషి చేయాలన్నారు. ఆదివారం నుంచి మంగళగిరి పట్టణంలో ప్రతి ఇంటికి ఉచితంగా ఒక జ్యూట్ చేతి సంచిని అందజేస్తామని ఆర్కే తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పర్యావరణ, పరిరక్షణ, పరిశుభ్రత గురించి తూర్పుగోదావరి జిల్లాలో పర్యటించిన వాలంటీర్లు.**

# నూతన ఐపీఎస్ అధికారుల కేటాయింపు

**రాజధాని వార్తలు, అమరావతి :** నేషనల్ పోలీస్ అకాడమీలో 2018 బ్యాచ్ కు చెందిన ఐదుగురు ఐపీఎస్ అధికారులను ఏపీకి కేటాయించారు. వారిలో పి.జగదీష్‌లి (కర్ణాటక), తుషార్ దుడిలి (రాజస్థాన్), కృష్ణకాంత్ పాటిల్‌లి (తెలంగాణా), వి.ఎన్.మణికంఠ చందోలులి (ఆంధ్రప్రదేశ్), కృష్ణకాంత్‌లి (ఆంధ్రప్రదేశ్) లు ఉన్నారు.ఏపీకి కేటాయించబడిన ఐదుగురు నూతన ఐపీఎస్ అధికారులు సోమవారం ఏపీ డీజీపీ గౌతమ్ సవాంగ్ ను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా డీజీపీ నూతన ఐపీఎస్ అధికారులకు ట్రైనింగ్ మెటీరియల్ కిట్లను అందజేసారు. రాష్ట్రంలో ఉన్న పోలీస్ ప్రత్యేక విభాగాలైన సీఐడీ,ఇంటిలిజెన్స్, ఎస్ఐబీ,అక్టోపస్, సెక్యూరిటీ వింగ్ , విజిలెన్స్, ఏసీబీ, గ్రేహౌండ్స్ లో ప్రత్యేక శిక్షణ ఇవ్వాల్సిందిగా డీజీపీ ట్రైనింగ్ ఐజీపీ సంజయ్ కు ఆదేశాలు జారీ చేశారు.



# ఆత్మబలమే ఆమె ఆయుధం

**ఆత్మబలంతో అంధత్వాన్ని జయించిన ప్రాంజల్ పాటిల్ తిరువనంతపురం సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించి నూతన అధ్యాయానికి నాంది పలికారు. ఫలితంగా దేశంలోనే మొట్టమొదటి అంధ ఐఏఎస్ అధికారిణిగా ఆమె రికార్డు సృష్టించారు.2018 నుంచి ఇప్పటివరకు ఎర్నాకుళంలో అసిస్టెంట్ కలెక్టర్‌గా పనిచేశారు.**

ఆమె



శరీరంలో అన్ని భాగాలు సరిగా పనిచేస్తున్నవాళ్లే చాలా మంది ఏ పనీ చేయకుండా బతుకు ఈడుస్తున్నారు. కానీ ఓ యువతి మాత్రం తనకు కళ్లు పోయినా ఏ పని చేయలేను అని ఆత్మనూన్యతకు లోనుకాకుండా, కష్టపడి జిల్లా కలెక్టర్ గా ఎదిగిన తీరు అభినందనీయం. ఆమె జీవితం ఎందరికో స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందనడంలో సందేహం లేదు.

ఆరేళ్ల వయస్సులోనే చూపు కోల్పోయిన ప్రాంజల్ పాటిల్ అత్యంత కఠినమైన సివిల్ సర్వీస్‌లో 124వ ర్యాంకు సాధించి అక్టోబరులో తిరువనంతపురం సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. 2018 నుంచి ఇప్పటివరకు ఎర్నాకుళంలో ఆమె అసిస్టెంట్ కలెక్టర్‌గా పనిచేశారు. మహారాష్ట్రలోని ఉల్హాస్‌నగర్‌లో ప్రాంజల్ జన్మించారు. పుట్టుకతోనే ఆమెకు పాక్షిక అంధత్వం ఉంది. ఆమె కంటిచూపు పూర్తిగా పోవచ్చునని డాక్టర్లు ఆమె తల్లిదండ్రులకు ముందే చెప్పారు. కానీ అది చాలా ముందుగానే సంభవించింది. ఆమె రెండో తరగతి చదువుతున్నపుడు ఓ సహ విద్యార్థి పెన్సిల్‌తో ఆమె కంట్లో పొడవడంతో ఆమె పూర్తిగా కంటిచూపు కోల్పోయారు.

అయినా ప్రాంజల్ సాధారణ స్కూల్‌లో చదువు కొనసాగించారు. తర్వాత పరిస్థితిలు చాలా కష్టంగా మారాయి. ఆమెను బద్లాపూర్‌లోని ఒక స్కూల్‌లో చేర్చారు. అక్కడి వాతావరణంలో ఆమె ఇమడలేకపోయారు. దీంతో ముంబైలోని దాదర్‌లో గల కమలాబాయి మెహతా స్కూల్‌లో ఆమెను చేర్చారు. అక్కడ సోమవారం నుంచి శుక్రవారం వరకు అదే స్కూల్లో ఉండేది. కేవలం శని, ఆదివారాల్లో మాత్రమే ఆమె ఇంటికి వచ్చేది అని ఆమె తండ్రి ఎల్బీ పాటిల్ చెప్పారు.

హయ్యర్ సెకండరీ సర్టిఫికేట్ (హెచ్‌ఎస్‌సీ) పరీక్షల్లో జిల్లాలో ఫస్ట్ ర్యాంక్ సాధించిన ప్రాంజల్ పాటిల్ ముంబైలోని సెయింట్ జేవియర్స్ కాలేజీలో ఆమె చేరారు. అంధుల కోసం అవసరమైన సదుపాయాలన్నీ ఆ కాలేజీలో


ఉన్నాయి. ప్రాంజల్ విశ్వవిద్యాలయం స్థాయిలో ఫస్ట్ ర్యాంక్‌తో గ్రాడ్యుయేషన్ పూర్తిచేశారు.

2016లో జరిగిన యూపీఎస్సీ పరీక్షలు రాసి, 773వ ర్యాంక్ సాధించారు. దీంతో ఆమెకు భారత రైల్వే అకౌంట్స్ సర్వీస్ (ఐఆర్‌ఏఎస్)లో ఉద్యోగం వచ్చింది. అయితే ఆమె అంధురాలని తెలియడంతో ఉద్యోగం ఇవ్వడానికి తిరస్కరించారు. పట్టు వదలని ప్రాంజల్ తర్వాతి ఏడు జరిగిన యూపీఎస్సీ పరీక్షల్లో 124వ ర్యాంక్ సాధించారు. దీంతో ఐఏఎస్‌గా ఎంపికైన ఆమె శిక్షణలో భాగంగా ఎర్నాకుళంలో అసిస్టెంట్ కలెక్టర్‌గా పనిచేశారు.

రైల్వే ఉద్యోగం తిరస్కరణకు గురికావడంపై తానెంతో వేదనకు గురయ్యానని, కళ్లకు చేసిన శస్త్రచికిత్స విఫలమైనందు వల్ల కూడా నొప్పిని అనుభవించానన్నారు. తిరువనంతపురంలో ఆమె బాధ్యతలు స్వీకరిస్తున్న కార్యక్రమంలో సామాజిక న్యాయ విభాగం సెక్రటరీ బిజు ప్రభాకర్ పాల్గొన్నారు. ఇప్పుడు ఏకంగా ఓ జిల్లాకి సబ్ కలెక్టర్ అయ్యారు. పరీక్షల సమయంలో రికార్డు చేసిన ఆడియో టేపులను ఇయర్ ఫోన్స్ ద్వారా విని పరీక్షలు రాసిన ఆమె ఆత్మబలంతో సాధించలేనిది ఉండదని నిరూపించారు.

# జూన్ నాటికి వంశధార'

- ప్రాజెక్టు రెండో దశను ప్రాధాన్యతగా గుర్తించిన సర్కార్
- అదే జాబితాలో వంశధార-నాగావళి అనుసంధానం పనులు
- జూన్ నాటికి ఆయకట్టుకు నీళ్లందించాలని సీఎం వైఎస్ జగన్ ఆదేశం
- రూ.463.29 కోట్లను మంజూరు చేయాలని ఆర్థిక శాఖకు నిర్దేశం
- సిక్కోలుకు వరమంటున్న సాగునీటి రంగ నిపుణులు



**రాజధాని వార్తలు, అమరావతి :** వంశధార ప్రాజెక్టు రెండో దశ, వంశధార-నాగావళి అనుసంధానం పనులను జూన్ నాటికి పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణను రూపొందించింది. దీనికి అవసరమైన రూ.463.29 కోట్లను విడుదల చేయాలని ఆర్థిక శాఖకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. నీటి సంవత్సరం ప్రారంభమయ్యేలోగా పనులు పూర్తి చేసి వంశధార జలాలను కొత్తగా 60 వేల ఎకరాల ఆయకట్టుకు అందించడంతోపాటు 2.47 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరించడానికి మార్గం సుగమం చేయాలని నిర్ణయించారు. వెనుకబడిన శ్రీకాకుళం జిల్లా రూపురేఖలను సమూలంగా మార్చే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పనులకు ప్రాధాన్యతనిస్తోంది.

**వైఎస్ రాజశేఖరరెడ్డి ముందుచూపుతో ప్రారంభమై..**

శ్రీకాకుళం జిల్లా భామిని మండలం నేరడి వద్ద వంశధార నదిపై బ్యారేజీ నిర్మాణానికి ఒడిశా సర్కార్ అభ్యంతరం వ్యక్తం చేయడంతో రైతులకు ముందస్తుగా సాగు, తాగునీటిని అందించాలనే లక్ష్యంతో దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి.. వంశధార ప్రాజెక్టు రెండో దశ డిజైన్‌లో మార్పులు చేసి 2004లో చేపట్టారు. కాట్రగడ్డ వద్ద వంశధారపై తాత్కాలికంగా సైడ్ వియర్(మత్తడి) నిర్మించి, రోజుకు ఎనిమిది వేల క్యూసెక్కుల నీటిని తరలించి 0.069 టీఎంసీల సామర్థ్యంతో సింగిడి వద్ద ఒకటి, 0.404 టీఎంసీలు నిల్వ చేసుకునేలా పారాపురం వద్ద మరొకటి.. హీరమండలం వద్ద 19.05 టీఎంసీల సామర్థ్యంతో మరొక రిజర్వాయర్‌ను నిర్మించే పనులను చేపట్టారు. 2009 నాటికే సింహభాగం పూర్తయ్యాయి. మిగిలిన పనులను పూర్తి చేయడంలో 2009-2019 మధ్య ఉన్న ప్రభుత్వాలు విఫలమయ్యాయి.

**జూన్‌లోనే నారాయణపురం ఆయకట్టుకు నీళ్లు..**

నాగావళిలో జూలై ఆఖరు నాటికిగానీ వరద ప్రారంభం కాదు. దీని వల్ల నాగావళి నదిపై ఉన్న నారాయణపురం ఆనకట్ట కింద 37 వేల ఎకరాల్లో సకాలంలో ఖరీఫ్ పంటలు సాగు చేయలేని దుస్థితి నెలకొంది. ఈ దుస్థితిని తప్పించేందుకు హీరమండలం రిజర్వాయర్ నుంచి రోజుకు ఐదు వేల క్యూసెక్కుల వంశధార జలాలు 33.24 కిమీల పొడువున తవ్వే హైలెవల్ కెనాల్ ద్వారా నారాయణపురం జలాశయంలోకి తరలిస్తారు. తద్వారా వంశధార-నాగావళి నదులను అనుసంధానం చేసే పనులనూ జూన్ నాటికి పూర్తిచేయాలని సీఎం వైఎస్ జగన్ ఆదేశించారు. ఈ హైలెవల్ కెనాల్ కింద కొత్తగా 15 వేల ఎకరాల ఆయకట్టుకు, నారాయణపురం ఆయకట్టుకూ ఖరీఫ్‌లో సకాలంలో నాట్లుపడేలా నీళ్లివ్వాలని నిర్ణయించారు. వంశధార ప్రాజెక్టు రెండో దశ, వంశధార-నాగావళి నదుల అనుసంధానం వల్ల కొత్త, పాత కలిపి 3.07 లక్షల ఎకరాలు సస్యశ్యామలమవుతాయని సాగునీటి రంగ నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

**శరవేగంగా పూర్తిచేయాలని...**

వంశధార ప్రాజెక్టును ప్రాధాన్యత ప్రాజెక్టుగా చేపట్టాలని ఈనెల 13న నిర్వహించిన సమీక్షలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. కాట్రగడ్డ వద్ద సైడ్ వియర్ పనుల్లో మిగిలిన వాటిని వరద ప్రారంభమయ్యేలోగానూ, సింగిడి బ్యారేజీ పనులను జూన్ నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. హీరమండలం రిజర్వాయర్ స్పిల్ వే, రివిట్‌మెంట్ పనులు పూర్తి చేయడం ద్వారా 19.05 టీఎంసీలు నిల్వ చేసేందుకు సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. జూన్‌లోనే జాతికి అంకితం చేయాలని నిర్ణయించారు.



న్యూయార్క్ నగర క్రిమినల్ కోర్ట్ జడ్జిగా నియమితులైన యలమంచి అర్చనారావు (కష్ణాజిల్లా, ఉయ్యూరు వాసి)

## పాలకమండలి సంచలన నిర్ణయం



**రాజధాని వార్తలు, చిత్తూరు :** తిరుమల తిరుమతి దేవస్థానం (టీటీడీ) పాలకమండలి సంచలన నిర్ణయం తీసుకుంది. వెంకటేశ్వర స్వామి కొలువై ఉన్న చిత్తూరు జిల్లా వాసులుకు వరం ప్రకటించాలని పాలకమండలి నిర్ణయించింది. టీటీడీలోని జూనియర్ అసిస్టెంట్ స్థాయి వరకు ఉద్యోగాల భర్తీలో జిల్లా వాసులుకు 75 శాతం రిజర్వేషన్ కల్పించాలని ప్రణాళికను రచించింది. ఈ మేరకు టీటీడీ ప్రత్యేక ఆహ్వానితులు భూమాన్ కరుణాకర్ రెడ్డి మంగళవారం బోర్డు సమావేశంలో కీలక ప్రతిపాదన చేశారు. తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించిన టీటీడీ పాలనమండలి.. ప్రభుత్వ అనుమతులకు పంపింది. దీనిని ప్రభుత్వం ఆమోదిస్తే.. ఇప్పటి నుంచి వెలువడే ఉద్యోగాల భర్తీలో అధిక భాగం జిల్లా వాసులకు దక్కే అవకాశం ఉంది. తాజా నిర్ణయంపై చిత్తూరు జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. టీటీడీ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నారు.

### లడ్డు ధర పెంచట్లేదు : టీటీడీ చైర్మన్



**రాజధాని వార్తలు, అమరావతి :** తిరుమలలో లడ్డు ప్రసాదం ధరలను పెంచుతున్నారంటూ వస్తున్న వదంతులను టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి ఆదివారం ఖండించారు. ధరలను పెంచట్లేదని, వదంతులను నమ్మవద్దంటూ భక్తులకు విజ్ఞప్తి చేశారు. మరోవైపు తమిళనాడులో శ్రీవారి ఆలయ నిర్మాణానికి అక్కడి ప్రభుత్వం స్థలం కేటాయించింది. ఆ స్థలాన్ని టీటీడీ చైర్మన్ ఆదివారం పరిశీలించారు.

## కాలమ్

# 'దేవుడు' మనిషి సృష్టి



మనిషి తప్ప ఏ ప్రాణీ భగవంతున్ని కోరికలు కోరదు.

మనిషి నివాసం లేని చోట మందిరం గాని, మసీదు గాని, చర్చి గానీ లేవు.
ఇతర గ్రహాలలో గానీ, మంచు ఖండంలో గానీ.
వేరు వేరు దేశాలలో ప్రాంతాలలో వేరు వేరు దేవతలు, దీని అర్థం మనిషి
ఊహలతో తన ఇష్టమైన రీతిలో భగవంతున్ని సృష్టించాడు.

ప్రపంచంలో అనేక ధర్మాలు అనేక సాంప్రదాయాలు, అనేక పద్ధతులు ఒకర్నొకరు విమర్శించుకోవడాలు
దీని అర్థం దేవుడు ఒకరు కాదనేగా, అందరూ దేవుడొక్కడే అని చెబుతారు, కానీ కొసమెరుపు అది మా దేవుడే అంటారు.
రోజుకో క్రొత్త దేవుడు, రోజుకో కొత్త పద్ధతి. మాదే గొప్ప అనే వితండ వాదనలు.
ప్రశ్నించే వాన్ని నాస్తికుడనో, హృదయం లేని వాడనో ముద్ర వేయడం.

ఈ ప్రపంచంలో వేరు వేరు దేవతలను ప్రసన్నం చేసుకోవడం కోసం ఎన్ని తిప్పలో ఎన్ని ప్రయాసలో వర్ణించనలవి కాదు.

ఇప్పటి వరకు నాకు దేవుడు కనపడినాడని చెప్పిన మనిషే లేదు.
బుద్ధుడు, వివేకానందులు కనపడే మనిషికే సేవ చెయ్యమన్నారు.
ఎలాంటి ప్రతిఫలాపేక్ష లేకుండా చివరకు కీర్తి కాంక్ష కూడా..
అయినా ఆచరించేవారేరీ..?

దేవుడున్నాడు లేడు అనే వాడు కూడా ఒకే విధమైన జీవితాన్ని అనుభవిస్తున్నాడు.
భగవంతుడు ఎవరికీ మేలు చెయ్యట్లేదు అలా అని కీడు కూడా చెయ్యట్లేదు.
దేవుడు లంచగొండితనం, అన్యాయం, దొంగతనం, బలాత్కారము, ఆటంకవాదము, అరాచకత్వాన్ని నిరోధించడం లేదు.
అమాయకమైన చిన్న పిల్లలపై దాష్టికాలకు పాల్పడుతున్నా.. వారిని ఆపడం లేదు.

మందిరాలు, మసీదులు, చర్చిలు, ధ్యానమందిరాలు ఇవి దేవుని నిలయాలనే చెప్పుకునే చోట కూడా మహిళలు, పిల్లలు సురక్షితంగా లేరు.
మందిరాలు, మసీదులు, చర్చిలు కూల్చుతుంటే ఏ దేవుడూ వచ్చి ఆపలేదు.

అభ్యాసం చేయకుండా ఏ ఒక్క విద్యార్థి అయినా ఉత్తీర్ణుడయ్యాడా?
**25** సంవత్సరాలముందు లేని దేవుళ్లు, రకరకాల పద్ధతులు ఈనాడు గొప్ప గొప్పవి అయిపోయినాయి.
తానే దేవుడనని చెప్పుకునే వాళ్లు చాలా మంది జైల్లలో ఊచలు లెక్క పెడుతున్నారు.

ఈ ప్రపంచంలో దేవుడే లేడని చెప్పేవాళ్లు చాలా మంది ఆనందంగా ఉన్నారు.
హిందువులు అల్లాను స్వీకరించరు, ముస్లిములు, క్రైస్తవులు హిందూ దేవతలను, క్రైస్తవులు హిందూ దేవతలను, అల్లాహ్ ను ఒప్పుకోరు. హిందూవులు ముస్లిమ్ దేవుడిని అంగీకరించరు.
అయినప్పటికీ ఈ దేవతలంతా ఎందుకిలా అని ఎవర్నీ అడుగలేదే?
కనుక ఆనందమే జీవితం! జీవితమే ఆనందం ఎప్పుడు కలుగుతుందీ అంటే కనపడని దేవుని పేరుతో కోటాను కోట్ల వ్యాపారం చేయడం కన్నా కనపడే మనిషికి సేవచేయడంలో,
వారి కళ్ళలో కనపడే కృతజ్ఞతాపూర్వకమైన చూపును అనుభవించే వారికే తెలుస్తుంది.

ప్రపంచంలోని తియ్యదనమంతా ఇందులోనే ఉంటుంది. మహామహులను పూజించడం కంటే వారు చూపిన మార్గంలో వెళ్ళడమే సరియైన విధానం.

రచయిత
'మనిషి'

# అందుబాటులో ఇసుక

### కృష్ణా జిల్లా కలెక్టర్ ఇంతియాజ్ అహ్మద్



**రాజధాని వార్తలు, విజయవాడ :** వరదలు తగ్గుముఖం పట్టడంతో ఇసుక రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయని కృష్ణా జిల్లా కలెక్టర్ ఇంతియాజ్ అహ్మద్ తెలిపారు. ఈ నెల 21 వరకూ ఇసుక వారోత్సవాలు జరుపుతు న్నామని చెప్పారు. ఇసుక కొరత తీర్చేందుకు ఇసుక రీచ్ లతో పాటు స్టాక్ డిపోలు ఏర్పాటు చేశామని వెల్లడించారు. విజయవాడలోని భవానీపురం, షాదీఖానా, కానూరులో మూడు స్టాక్ డిపోలతో పాటు మచిలీపట్నం, మైలవరం, నూజివీడులో కూడా ఏర్పాటు చేశామన్నారు. ఆన్‌లైన్‌లో ఇసుకను అందుబాటులో ఉంచామని తెలిపారు. ప్రస్తుతం ఐదు ఇసుక రీచ్‌ల తో పాటు నాలుగు పట్టా భూములు అందుబాటులో ఉన్నాయన్నారు. మరో వారం రోజులలో ఐదు ఇసుక రీచ్‌లు, ఐదు పట్టా భూములు అందుబాటులో కి రానున్నాయని పేర్కొన్నారు. **జిల్లాలో ఇసుక రీచ్ లు, స్టాక్ పాయింట్లు, స్టాక్ యార్డులు మొత్తం 15 అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠినచర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.**


## రాజధాని క్లాసిఫైడ్స్

రాయపూడి
చైతన్యగోదావరి గ్రామీణ బ్యాంక్
ఫోన్ : 08645-244266

మందడం
ఎస్.ఆర్.కె.గ్రాండ్ రెస్టారెంట్
ఫోన్ : 9553023388

మందడం
హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్
ఫోన్ : 8008685824

మల్కాపురం
స్వాగత్ మెస్ ప్యూర్‌వెజ్
ఫోన్ :90329 58580

చినకాకాని
ఎన్‌ఆర్‌ఐ మెడికల్ కాలేజీ & జనరల్ హాస్పిటల్
ఫోన్ : 08645-230101

ఐనవోలు
విఐటీ యూనివర్సిటీ
ఫోన్ : 0863 2370444

నీరుకొండ
ఎస్‌ఆర్‌ఎమ్ యూనివర్సిటీ
ఫోన్ : 0863 2343000

మంగళగిరి
శ్రీ పూజిత హెయిర్ అండ్ బ్యూటీ
ఫోన్ : 799301511

మంగళగిరి
శ్రీదుర్గా డిజైనర్స్ (లేడీస్ టైలర్స్)
ఫోన్ : 9959308664

నూతక్కి
కొత్తపల్లి రామయ్య చారిటబుల్ ట్రస్ట్
నూతక్కి, మంగళగిరి మండలం, గుంటూరు జిల్లా,
సెల్ : 9182155644

మంగళగిరి,
అరుణోదయ హెచ్.పి. గ్యాస్‌ఏజన్సీ హుస్సేన్ కట్ట వద్ద, 9848111905

విజయవాడ
నవీన డెంటల్ & ఇంప్లాంట్ కేర్
ఫోన్:7893187172

విజయవాడ
న్యూఫేస్ క్లీనిక్
డా॥మేహబూబ్
ఫోన్ : 9849122788

సాగర్ బోర్ వెల్స్
సరసమైన ధరలకు మీరు మెచ్చే విధంగా మీ నీటి అవసరాలను తీర్చేందుకు 4 3/4, 6 1/2, రొటరీ, రిగ్గ్ బోర్లు వేయబడును
ప్రొ॥ మల్లవరపు రమేష్ బాబు
మంగళగిరి
7981075683, 9652246869

విజయవాడ
అష్రఫ్ మెటర్నిటీ & ఇ.ఎన్.టి
డా॥ రెహమాన్
ఫోన్ : 0866-2475087

విజయవాడ
శ్రీమానస సైకియాట్రిక్
డా॥ అయోధ్య ఆర్.కె
ఫోన్:0866-2436647

విజయవాడ
ఆంధ్ర హస్పటల్,
డా॥శ్రీమన్నారాయణ
ఫోన్ : 9177219900

గుంటూరు
న్యూసిటి లింబ్ సెంటర్
ఫోన్ : 9951066705

విజయవాడ
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం లిమిటెడ్
ఫోన్ : 0866-2452129

విజయవాడ
స్టార్స్ ఆటోమొబైల్స్
ఫోన్ : 9848518117

రాయపూడి
2 బెడ్ రూం అపార్‌మెంట్ అద్దెకు కలదు. కార్ పార్కింగ్ ఉంది.
ఫోన్ :9440662699


గమనిక : క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవసిందిగా పాఠకులకు సూచించడమైనది. ఈ ప్రకటనల లావాదేవిలతో వార్తా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.
- మేనేజర్

ప్రకటనలకు సంప్రదించండి
9440662699






## మోచర్ల రఘురాంకు జర్నలిస్టుల నివాళి



**రాజధాని వార్తలు, హైదరాబాద్ :** సీనియర్ జర్నలిస్ట్ మోచర్ల రఘురాం (63), సంస్మరణ సమావేశం 17 వ తారీకు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగింది సీనియర్ జర్నలిస్ట్ నగేష్ కార్యక్రమాన్ని నిర్వహించారు సీనియర్ జర్నలిస్టు జర్నలిస్టులు సోమశేఖర్ రామ్మూర్తి ప్రభృతులు మాచర్ల రఘురాం ప్రతిభా విశేషాలను నిబద్ధతను ప్రశంసించారు 1956 ఫిబ్రవరి 23 జన్మించిన రఘురాం న్యూఢిల్లీ హైదరాబాదులో డెక్కన్ క్రానికల్ మరి కొన్ని పత్రికలలో పని చేశారు

# స్కాలర్‌షిప్ లు పంపిణీ



**రాజధాని వార్తలు, మంగళగిరి :** మంగళగిరి ఈద్గా నందు అంజుమాన్ సంస్థ వారు పేద ముస్లీమ్ విద్యార్థులకు స్కాలర్ షిప్ లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు... ఈ కార్యక్రమంకి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే ఆర్కే పాల్గొన్నారు... ఈ సందర్భంగా ఆర్కే గారు మాట్లాడుతూ అంజుమాన్ సంస్థ (1976) వారు ఏర్పరచుకున్న బైలా లో సంస్థ నుండి వచ్చిన ఆదాయం లో 25% పేద విద్యార్థులకు సహాయం చేయడం చాలా గొప్ప విషయం అని అన్నారు, భవిషత్ లో ఈ కార్యక్రమాన్ని కొనసాగించాలని, ఈ సంస్థ ద్వారా లబ్ది పొందిన పూర్వ విద్యార్థులు రాబోయే కాలంలో ఈ సంస్థకు ఆర్థిక సహాయాన్ని అందించాలని తద్వారా పేద ముస్లీమ్ విద్యార్థుల చదువుకు దోహదపడాలని అన్నారు.


రాజధాని వార్తలు పత్రికను ఆన్‌లైన్‌లో...
www.rajadhanivartalu.com
youtube/rajadhanivartalu
twitter/rajadhaniv
9440662699

# అయోధ్య తీర్పుపై సందేహాలు

**సు**ప్రీం కోర్టు నవంబర్ 9న ఇచ్చిన తీర్పులో వివాదాస్పద 2.77 ఎకరాల భూమిని సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఏకాభిప్రాయంతో హిందూ పక్షానికి కేటాయించింది. అయితే, **ఈ తీర్పు ఏ ప్రాతిపదికన ఇచ్చారన్న అంశం గురించి న్యాయ నిపుణులు కొన్ని సందేహాలు లేవనెత్తారు.** సుప్రీం కోర్టు న్యాయవాది, 'అయోధ్యాస్ రామ్ టెంపుల్ ఇన్ కోర్ట్' పుస్తక రచయిత విరాగ్ గుప్తా, సీనియర్ పాత్రికేయుడు వెంకటేషన్ వ్యక్త పరిచిన ఐదు సందేహాలు ఏమంటే..

### 1. మిగతా పుణ్య క్షేత్రాలపై ఈ తీర్పు ప్రభావం ఎలా ఉండబోతోంది ?



మధ్య యుగంలో సుల్తాన్లు, మొఘల్ పాలకులు అనేక పుణ్య క్షేత్రాలను ధ్వంసం చేశారన్న భావన ఎంత పురాతనమైందో అయోధ్య వివాదం మూలాలు కూడా అంతే పురాతనమైనవని సుప్రీం కోర్టు చెబుతోంది. 1991లో పార్లమెంటు చేసిన చట్టం ప్రకారం అయోధ్య మినహా మిగిలిన మత క్షేత్రాలన్నింటిలో 1947 ఆగస్టు 15కు ముందున్న స్థితి కొనసాగుతుంది. అయోధ్యలోనే కాకుండా మధుర, కాశీల్లోనూ ఆలయాల మధ్యలో ఏర్పడ్డ మసీదులపై వివాదాలున్నాయి. సుప్రీం తాజా తీర్పు తర్వాత మిగతా క్షేత్రాలపై ఎలాంటి వివాదాలను చేయబోమని సంఘ్ పరివార్ చెబుతోంది. అయోధ్యలో దేవుడిని సుప్రీంకోర్టు 'జ్యూరిస్టిక్ పర్సన్' పరిగణించింది. దీని ఆధారంగా మిగతా పుణ్యక్షేత్రాల్లోని వివాదాల గురించి ఇతరులు కూడా పిటిషన్లు వేసే అవకాశాలున్నాయి. అలాంటి పిటిషన్లను కోర్టులు ఎలా ఆపగలుగుతాయి?

### 2. రామ మందిరం నిర్వహణ కేంద్రం చూసుకుంటుందా?

ఆర్టికల్ 142 రామమందిరంపై కేంద్ర ప్రభుత్వ నియంత్రణ గురించి కొన్ని సందేహాలు తలెత్తుతున్నాయి. చాలా రాష్ట్రాల్లో పెద్ద పెద్ద ఆలయాల నిర్వహణపై ఆయా రాష్ట్రాల ప్రభుత్వాల నియంత్రణ ఉంది. అయోధ్య రామమందిరం విషయంలో ట్రస్టు ఏర్పాటు, నిర్వహణ అధికారం కేంద్రానికే ఉండటం విభిన్నంగా ఉంది. రాజ్యాంగం ప్రకారం ఆలయాల భూమి రాష్ట్రాల పరిధిలోని అంశం. రాష్ట్రపతి ఆదేశంతో అయోధ్యలోని వివాదాస్పద భూమిని కేంద్ర ప్రభుత్వం చట్టప్రకారం తీసుకుంది.

1994లో ఇచ్చిన తీర్పు ప్రకారం అయోధ్య భూసేకరణ చట్టంలోని సెక్షన్ 6, 7లు చట్టబద్ధమైనవేనని సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం స్పష్టం చేసింది. వాటిని అనుసరిస్తూ కేంద్ర ప్రభుత్వానికి కొత్త ట్రస్టును ఏర్పాటు చేసే బాధ్యతను ఇచ్చింది. అయోధ్యలో సేకరించిన స్థలాన్ని తిరిగి తమకు అప్పగించాలని లోక్‌సభ ఎన్నికలకు ముందు కేంద్రప్రభుత్వం సుప్రీం కోర్టులో వ్యాజ్యం వేసింది. దీనిపై విచారణే జరగలేదు. సుప్రీంకోర్టులో దీనిపై వాదించనూ లేదు. అయినా, రామమందిర నిర్మాణం కోసం ట్రస్టు ఏర్పాటు చేయాలని, మసీదు కోసం భూమి కేటాయించాలని కోర్టు ప్రభుత్వాన్ని ఎలా ఆదేశించింది?

### 3. తీర్పుపై సమీక్ష, క్యూరేటివ్ పిటిషన్లు ఎవరు వేయవచ్చు?

అయోధ్య తీర్పుపై సమీక్ష, క్యూరేటివ్ పిటిషన్లు వేయబోమని సున్నీ వక్ఫ్‌బోర్డు ప్రకటించింది (గతంలో) శబరిమల- లింగసమానత్వం విషయంలో అప్పుడున్న వైరి పక్షాలు కాకుండా వేరే పక్షాలు కూడా సమీక్ష పిటిషన్లు వేయడం చూశాం. అయోధ్య వివాదాన్ని సీపీసీ చట్టం ప్రకారం హైకోర్టు, కింది కోర్టులు హిందూ వర్సెస్ ముస్లిం పక్షాల కేసుగా చూశాయి. ఎలాంటి తీర్పుపైనైనా బాధిత పక్షమని చెప్పుకుంటూ నెల లోపు ఎవరైనా సమీక్ష పిటిషన్ వేయొచ్చు. ప్రస్తుత చీఫ్ జస్టిస్ రంజన్ గొగోయ్ పదవీవిరమణ చేశాక, కొత్త చీఫ్ జస్టిస్ బోబ్డే అధ్యక్షతన ఏర్పడే ధర్మాసనం ఆ సమీక్ష పిటిషన్లను విచారించాలా? వద్దా? అని నిర్ణయం తీసుకోవచ్చు. మసీదు కోసం ఇచ్చే ఐదు ఎకరాల భూమిని ఏ ప్రాంతంలో కేటాయిస్తారన్నది కూడా కీలకమైన అంశం. ఏ ప్రాంతంలో స్థలం కేటాయించాలన్నది సుప్రీం కోర్టు స్పష్టంగా చెప్పలేదు. మసీదు కోసం ఇచ్చే భూమిని తీసుకోవాలా? వద్దా? అన్న విషయంలోనూ రాజకీయాలు మొదలయ్యాయి. **ధర్మాసనం తీర్పు ఇచ్చింది గానీ, నాయకుల మధ్య పంచాయితీ ముగియలేదు.**

### 4. అనుబంధ భాగం ఎందుకు?

సాధారణంగా కోర్టులు ఇచ్చే తీర్పులకు అనుబంధ భాగాలేవీ ఉండవు. కానీ, అయోధ్య తీర్పులో అనుబంధ భాగం ఇచ్చారు. ధర్మాసనంలోని ఐదుగురు న్యాయమూర్తుల పేర్లు గానీ, వారి సంతకాలు గానీ తీర్పు ప్రతిపై లేవు. ఎందుకిలా జరిగింది.

### 5. రామ్‌లల్లాకు ఆకారం ఉందా? లేదా?

1949లో వివాదాస్పద స్థలంలో రామ్ లల్లా విగ్రహం పెట్టారు. ఆ విగ్రహాన్నే సుప్రీం కోర్టు జ్యూరిస్టిక్ **పర్సన్‌గా పరిగణించిందా?**

**అదే నిజమైతే, విగ్రహాన్ని అక్కడ పెట్టడాన్ని కోర్టు ఎందుకు తప్పుపట్టలేదు?** ప్రస్తుతమున్న రామ్‌లల్లా విగ్రహానికి కొత్తగా నిర్మించే మందిరంలో ముఖ్య స్థానం ఉంటుందా? వివాదాస్పద 2.77 ఎకరాల భూమి రామ్‌లల్లాకు చెందుతుందని కోర్టు ప్రకటించింది. కానీ, హిందువుల తరఫున ఈ వివాదంలో పోరాటం ఆరంభించిన హిందూ మహాసభ, నిర్మోహి అఖాడాల పిటిషన్లను కొట్టివేసింది. 1989లో దాఖలైన వ్యాజ్యం ప్రకారం రామ్ లల్లాకు అనుకూలంగా కోర్టు తీర్పును ఇచ్చింది.

దేవుడు, విగ్రహం, జన్మస్థానాలకు 'జ్యూరిస్టిక్ పర్సన్' హోదా ఇవ్వడంపై వస్తున్న సందేహాలకు చాలా ప్రాధాన్యత ఉంది. **అయోధ్య శ్రీరాముడి జన్మస్థలామా అన్న ప్రశ్నపై వివాదం ఎప్పుడూ లేదు. కాగా వివాదమంతా ఆ స్థలంలోనే రాముడు పుట్టాడా లేదా అన్నది మాత్రమే.**

### మసీదు కింద గుడి లేదు
### చరిత్రకారుడు ప్రొఫెసర్ డీఎన్ ఝా

ప్రముఖ చరిత్రకారుడు, "రామ జన్మభూమి-బాబ్రీ మసీదు వివాదంపై 'ఎ హిస్టారియన్స్ రిపోర్ట్ టు ది నేషన్' పుస్తకం రాసిన చరిత్రకారుల బృందంలో ఒకరు అయిన ప్రొఫెసర్ డీఎన్ ఝా ఈ పుస్తకాన్ని ప్రభుత్వానికి సమర్పించారు. కోర్టు తీర్పులోనూ ఈ పుస్తకం గురించి ప్రస్తావించారు. నలుగురు స్వతంత్ర చరిత్రకారులు ప్రొఫెసర్



సూరజ్ భన్, అథర్ అలీ, ఆర్.ఎస్.శర్మ, డీఎన్ ఝాలు చారిత్రక, పురావస్తు ఆధారాలను పరిశీలించి బాబ్రీ మసీదు కింద హిందూ దేవాలయం ఉందన్న భావనలను తమ నివేదికలో తోసిపుచ్చారు. **ఈ తీర్పుహిందూ విశ్వాసాలకు ప్రాముఖ్యతను ఇస్తూ, లోపభూయిష్ట పురావస్తు శాస్త్రంపై ఆధారపడి తీర్పు ఇచ్చారు. ఇలా చెప్పడం తీవ్రంగా నిరాశపరిచిందన్నారు.**


'రామ్ జన్మభూమి-బాబ్రీ మసీదు సంక్లిష్ట విషయంలో 'ఎ హిస్టారియన్స్ రిపోర్ట్ టు ది నేషన్'లో ఈ విషయంలో వాస్తవాలను ప్రచురించామని, మసీదు కూల్చివేతకు ముందు 1992లోనే మేం ప్రభుత్వానికి ఆ నివేదిక ఇచ్చామన్నారు. ఆ సమయంలో అందుబాటులో ఉన్న అన్ని ఆధారాలను పరిగణనలోకి తీసుకుని తీవ్రంగా పరిశీలించిన అనంతరం మసీదు కింద రాముడి ఆలయం లేదని నిర్ధారించినట్లు ఆయన స్పష్టం చేశారు.

అయోధ్య వివాదంలో భారత పురావస్తు శాఖ (ఏఎస్ఐ) ఎప్పుడూ సందేహాస్పద పాత్ర పోషించిందని, కూల్చివేతకు ముందు, అయోధ్యలోని పురాతన వస్తువులను పరిశీలించడానికి మా బృందం పురానా ఖిల్లాకు వెళ్ళినప్పుడు కీలకమైన సాక్ష్యాలను కలిగిన ట్రెంచ్ సైట్‌కు సంబంధించిన నోట్ పుస్తకాన్ని ఏఎస్ఐ మాకు ఇవ్వలేదని, ఇది స్పష్టంగా సాక్ష్యాలను మరుగు పరచిన విషయంగా చూడాలన్నారు. **కూల్చివేత తరువాత ఒక ముందస్తు పథకంతో ఏఎస్ఐ తవ్వకాలు జరిపి, అక్కడ ఆలయం ఉందనే భావనలకు విరుద్ధంగా ఉన్న సాక్ష్యాలను అణిచి వేసిందని ఆయన విమర్శించారు.** ఒక ప్రాంతాన్ని తవ్వేటప్పుడు ఏఎస్ఐ శాస్త్రీయ నిబంధనలను పాటించాలని నిపుణుల భావన. **'ఈ తీర్పు మెజారిటీ వాదానికి అనుకూలంగా వెలువడిందని మనం అర్థం చేసుకోవాలి. ఇది మన దేశానికి మంచిది కాదు.' అని ఝా తెలిపారు.**

### దోషికే బహుమతి
### జస్టిస్ లిబర్హాన్ కమిషన్ న్యాయవాది అనుపమ్ గుప్తా

బాబ్రీ మసీదు కూల్చివేతకు బాధ్యులైన అనేక మంది సీనియర్ రాజకీయ నాయకులు ఎల్.కె.అద్వానీ, మురళీ మనోహర్ జోషి, ఉమా భారతి, కల్యాణ్ సింగ్, పీవీ నరసింహారావు తదితరులను ప్రశ్నించే విశిష్ట అవకాశం కలిగిన జస్టిస్ లిబర్హాన్ కమిషన్ న్యాయవాది అనుపమ్ గుప్తా అయోధ్య వివాదంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో తీవ్ర విభేదాలు వ్యక్తంచేశారు.

1992లో బాబ్రీ మసీదు కూల్చివేత మీద విచారణ జరిపిన జస్టిస్ ఎం.ఎస్.లిబర్హాన్ కమిషన్ న్యాయవాదిగా దాదాపు 15 సంవత్సరాల కిందట న్యూ ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో పై నాయకులను చండీగఢ్‌కు చెందిన సీనియర్ న్యాయవాది అనుపమ్ గుప్తా ప్రశ్నించారు. అయితే.. లిబర్హాన్ కమిషన్‌తో



విభేదాలు రావటంతో ఆ కమిషన్ చివరికి 2009లో సమర్పించిన నివేదికను కూడా ఆయన విమర్శించారు.

**1) వివాదాస్పద స్థలం మొత్తాన్నీ కక్షిదారుల్లో ఒక పార్టీకి (హిందువులకు) ఇవ్వటం, 2) ఆ మసీదులో 1528 నుంచి 1857 మధ్య ముస్లింలు నమాజ్‌లు చేయటానికి సంబంధించిన సాక్ష్యాలపై లేవనెత్తిన ప్రశ్నలు, 3) 1949 డిసెంబర్‌లో మసీదులో విగ్రహాలను పెట్టటం ద్వారా, 1992లో మొత్తం నిర్మాణాన్ని కూల్చివేయటం ద్వారా చట్టాన్ని ఉల్లంఘించటం అనే మూడు అంశాలపై అనుపమ్ గుప్తా విమర్శలు చేశారు.**

ఒక హిందూ విగ్రహానికి చట్టపరంగా వ్యక్తిహోదా ఉందని, వివాదాస్పద స్థలం- లోపలి, వెలుపలి ఆవరణ - మొత్తాన్నీ హిందువులకు కేటాయించటం పట్ల నేను గట్టిగా విభేదిస్తున్నానన్నారు. అలాగే ఆ స్థలం స్వాధీన హక్కుకు సంబంధించిన నిర్ణయాన్ని విభేదిస్తున్నానన్నారు. వెలుపలి ఆవరణ మీద హిందువుల స్వాధీన హక్కు ఉందని, వారు సుదీర్ఘ కాలంగా నిరంతరాయంగా పూజలు చేస్తున్నారని నిర్ణయించటం సరైనదేనని అంగీకరించినా కూడా.. **లోపలి ఆవరణ విషయంలో నిర్ణయానికి సంబంధించి తుది తీర్పు స్థిరంగా లేదు.** లోపలి ఆవరణ - గోపురాల కింది ప్రాంతం - స్వాధీన హక్కు, అందులో ప్రార్థనల విషయం వివాదాస్పదంగానే ఉండిపోయిందని కోర్టు అనేక పర్యాయాలు పదే పదే స్పష్టంచేసింది. దీనికి గట్టి ప్రాతిపదిక ఉందనుకుంటే.. **వెలుపలి ఆవరణను హిందువులకు ఇవ్వటం తుది పరిష్కారం అయివుండాలి. లోపలి ఆవరణను కూడా హిందువులకు ఎలా ఇస్తారు?** అని ఆయన ప్రశ్నించారు. వెలుపలి, లోపలి ఆవరణలు రెండిటినీ హిందువులకు ఇవ్వాలంటూ కోర్టు చేసిన ఈ కీలకమైన, అతి ముఖ్యమైన నిర్ణయం, కేవలం వెలుపలి ఆవరణ మాత్రమే హిందువుల స్వాధీనంలో ఉందని ఇదే కోర్టు చేసిన నిర్ధారణతో మౌలికంగా విరుద్ధం.

వివాదాస్పద స్థలంలో 1528 - 1857 మధ్య నమాజ్ చేసేవారు అనటానికి సాక్ష్యం లేదని కూడా ఈ తీర్పు నిర్ణయించడంపై ఆయన మాట్లాడుతూ అది నాకు వింతగా కనిపించిందన్నారు. అప్పీలులో తీర్పు చెప్తున్న కేసుల్లో సాక్ష్యాలు శూన్యమైనా కానీ, ఆ మసీదును 1528లో నిర్మించారని, 1992లో కూల్చివేశారన్న వాస్తవం.. వివాదానికి తావులేనిది. ఎక్కడో ఒక చోట ఒక చర్చినో, గురుద్వారానో మొఘలుల కాలంలో నిర్మించారని అనుకోండి. ఈ వందల ఏళ్ల కాలంలో మీరు అక్కడ ప్రార్థనలు చేశారని మీరు నిరూపించుకోవాల్సి ఉంటుందని ఆ మతం వారిని అడుగుతారా? 1528 నుంచి 1857 వరకూ అక్కడ హిందువులు ఏవైనా ప్రార్థనలు చేశారనటానికి, వాళ్లు అక్కడ పూజలు చేశారనటానికి హిందువుల దగ్గర కూడా సాక్ష్యాలు లేవు. వాళ్లు (హిందువులు) ఇది రాముడి జన్మభూమి అని విశ్వసిస్తుండవచ్చు, ఆ విధంగా ఆ ప్రాంతాన్ని గౌరవిస్తుండవచ్చు. కానీ, 1528లో నిర్మించిన ఒక మసీదును.. ముస్లింలు 1857 వరకూ వినియోగించలేదని నిరూపితం కాలేదంటూ న్యాయ నిర్ణయానికి రావటం, **గౌరవనీయమైన న్యాయస్థానం ఏ ప్రాతిపదికన ఈ విస్తృత అభిప్రాయానికి వచ్చిందని ఆయన ప్రశ్నించారు.**



1900 సంవత్సరానికి ముందున్న బాబ్రీ మసీదు చిత్రం (బిబిసి సౌజన్యంతో)

1949 డిసెంబర్ 22న మధ్య గోపురం లోపల రామ్‌లల్లా విగ్రహాలను పెట్టిన సంఘటన - మసీదును అపవిత్రం చేయటం చట్టవ్యతిరేకమని స్పష్టం చేస్తోంది. దీని ఫలితంగానే ఆ ఆస్తిని అటాచ్ చేశారు. 1949 డిసెంబర్ 22వ తేదీకి ముందు అక్కడ విగ్రహాలు లేవని ఈ తీర్పు సరిగానే చెప్తోంది. అయినప్పటికీ.. కోర్టు నిర్ణయాలు, దృక్పథం, విశ్లేషణ, సమీక్షల మీద ఇది ప్రభావం చూపలేదు.

**అపవిత్రం చేసిన ఒక చర్యను చివరికి హిందువులకు స్వాధీన హక్కు ఉందనే దానితో సమానంగా తీసుకున్నారు. దీనర్థం చట్టాన్ని బలప్రయోగం రద్దుచేస్తుందని.**

1992 డిసెంబరులో కూల్చివేత చట్టాన్ని ఉల్లంఘించటమేనని, కోర్టు ఉత్తర్వులను అతిక్రమించటమేనని ఈ తీర్పు అభివర్ణిస్తోంది. కానీ ఆ కూల్చివేత భావోద్వేగపరంగా కానీ, నైతికంగా కానీ, మేధోపరంగా కానీ కోర్టును తాక లేదన్నారు. కోర్టుపై అత్యంత గౌరవంతో ఇది సమర్థించరాని విషయంగా భావిస్తున్నాను. ఇది చాలా బాధాకరం.


**మొత్తం నిర్మాణాన్ని హిందువులకు ఇవ్వటం** - 1949లో విగ్రహాలు స్థాపించటం, 1992లో మొత్తం నిర్మాణాన్ని కూల్చివేసిన దోషికి ఇవ్వటం - తప్పుచేసిన వారికి బహుమతి ఇవ్వటంతో సమానం.

కోర్టు ఇచ్చిన ఏకైక సమర్థన.. ఆ మొత్తం నిర్మాణం ఏక మొత్తంగా ఉందనేది అని మాత్రమే. అవి విడదీయరాని, విభజించలేని ఏక మొత్తం అయినట్లయితే.. మొత్తం సంపూర్ణ ఏక మొత్తం మీద ఏ పక్షానికీ పూర్తి యాజమాన్య హక్కు ఉండదు. ఆ ఏక మొత్తంలోని ఏ భాగాన్నీ ఏ పక్షానికీ ఇవ్వకూడదు.


సుప్రీంకోర్టుపై ఎంతో గౌరవంతో, ఎంతో నమ్రతతో చెప్తున్నా అన్ని రకాలుగా ఇంతటి ప్రాధాన్యత ఉన్న కేసులో ఆశించిన తీవ్రత, నిష్పాక్షికత, సమతౌల్యం ఈ తీర్పులో లోపించాయి.. ఇది నన్ను తీవ్రంగా కలతపెడుతోంది. ఈ విషయంలో సుప్రీంకోర్టు తన మొత్తం వ్యవహారశైలిలో లౌకికవాదం సూత్రాలు, ఆదర్శాల నుంచి తిరోగమించిందని ఆయన తెలిపారు.

### మందిరం - మసీదు రాజకీయాలు

దేశంలో ఎమర్జెన్సీ తర్వాత 1977లో జన్‌సంఘ్, ఇతర ప్రతిపక్షాలు విలీనమై జనతా పార్టీగా ఏర్పడ్డాయి. ఆ పార్టీ ఇందిరాగాంధీని అధికారం నుంచి దించింది. కానీ.. అంతర్గత విభేదాల కారణంగా వారి ప్రభుత్వం మూడేళ్లలోనే కూలిపోయింది. 1980లో ఇందిరాగాంధీ తిరిగి అధికారంలోకి వచ్చారు. ఆ సమయంలో మెజారిటీ హిందువులను ఏకం చేయడం ద్వారా రాజ్యాధికారం పొందాలని ఆర్ఎస్ఎస్ ఆలోచించటం ప్రారంభించింది. హిందువులకు అత్యంత పూజ్యనీయమైన రాముడు, కృష్ణుడు, శివుడులకు సంబంధించిన పవిత్ర ప్రాంతాల చుట్టూ గల మసీదులను లక్ష్యంగా చేసుకుని ఉద్యమాన్ని ప్రారంభించాలనే ఒక వ్యూహాన్ని రచించారు. దీనిలో భాగంగా కాశీ, మధుర, అయోధ్యల పరిసరాల్లోని ప్రాంతాలను ఎంపిక చేసుకుని ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో ఒక మత సదస్సును నిర్వహించి ఈ మూడు హిందూ మత క్షేత్రాలను 'విముక్తం' చేయాలని అందులో నిర్ణయించారు. మసీదులకు ఆనుకుని ఉన్న ఆలయాలను స్థానిక ఒప్పందాలతో నిర్మించినందున అయోధ్య మీద దృష్టి



కేంద్రీకరించాలని వారు తీర్మానించారు. 1984 జులై 27న రామ జన్మభూమి ముక్తి యజ్ఞ కమిటీ ఏర్పాటైంది. ఒక మోటారు రథాన్ని తయారు చేశారు. అందులో ఒక బోనులో రాముడు, జానకి విగ్రహాలను పెట్టారు. ఆ రథం సెప్టెంబర్ 25న




బిహార్‌లోని సీతామఢీ నుంచి బయలుదేరింది. ఆ రథం అక్టోబర్ 8న అయోధ్యను చేరుకునే సమయానికి తమ ఆరాధ్య దేవుళ్లైన రాముడు, సీతలను బోనులో చూసిన హిందువుల్లో తీవ్ర ఆగ్రహాన్ని, సానుభూతిని కలిగించింది. మసీదు తలుపులకు వేసిన తాళాలను తెరవటంతో పాటు.. అక్కడ ఆలయం నిర్మించటానికి ఆ స్థలాన్ని హిందువులకు ఇవ్వాలనేది వారి ప్రధాన డిమాండ్. హిందూ సాధువులు, రుషులతో కలిపి ఒక సంస్థను నెలకొల్పారు. దానికి రామ జన్మభూమి న్యాస్ అని పేరు పెట్టారు. ఆ రథ యాత్ర లక్నో మీదుగా అక్టోబర్ 31న ఢిల్లీ చేరుకుంది. ఈ క్రమంలో భారీ ఎత్తున ప్రజా మద్దతు కూడగట్టింది. అదే రోజు ఇందిరాగాంధీ హత్యకు గురయ్యారు. ఆమె హత్య వల్ల జరిగిన అల్లర్ల కారణంగా, ఈ రథ యాత్రను నవంబర్ 2న అర్థంతరంగా నిలిపివేయాల్సి వచ్చింది. దీంతో ఢిల్లీలో నిర్వహించాల్సిన భారీ హిందూ బహిరంగ సభ రద్దయింది.

సాధారణ ఎన్నికల్లో రాజీవ్ గాంధీ భారీ మెజారిటీతో గెలిచారు. కానీ.. ఆయనకు రాజకీయ, పాలనా అనుభవం లేదు. మసీదు తలుపులను తెరవాలంటూ విశ్వ హిందూ పరిషత్ మళ్లీ తమ ఉద్యమాన్ని ఉధృతం చేసింది. 1986 మార్చి 6 శివరాత్రి నాటికి మసీదు తలుపులు తెరవకపోతే తాము బలవంతంగా ఆ తాళాలు తీస్తామని వారు హెచ్చరించారు. ఈ ఉద్యమాన్ని మరింత సమర్థవంతంగా మలచటానికి ఇంకా దూకుడుగా ఉండే బజరంగ్ దళ్ బృందాన్ని ఏర్పాటు చేశారు. ప్రజల మనోభావాలను సంతుష్టపరచటానికి రామ్ కథ పార్కును నిర్మించటం కోసం వివాదాస్పద స్థలం సమీపంలో 42 ఎకరాల భూమిని సేకరిస్తామని ఉత్తర్ ప్రదేశ్‌లోని వీర్ బహదూర్ సింగ్ ప్రభుత్వం ప్రకటించింది. ఆ ప్రభుత్వం సరయు నది ఒడ్డున రాముడి పాద ముద్రలను నిర్మించటం కూడా మొదలుపెట్టింది. కానీ, హిందుత్వ సంస్థలను ఇది సంతృప్తిపరచలేదు. విశ్వహిందూ పరిషత్ అయోధ్య ఆందోళనను వ్యతిరేకించిన సోషలిస్టు నాయకుడు ములాయం సింగ్‌ను ఉత్తర్ ప్రదేశ్ ముఖ్యమంత్రిగా నియమించింది జనతా దళ్. ములాయం సింగ్‌ను వ్యంగ్యంగా 'ముల్లా ములాయం' అని అభివర్ణించారు. హిందువుల్లో ఆయన మీద వ్యతిరేకత తీవ్రంగా పెరిగింది. ఆ తర్వాత జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఆయన ఘోరంగా ఓడిపోయారు.

వీపీ సింగ్ మీద ఆగ్రహించిన బీజేపీ కేంద్రంలో ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకుంది. జనతాదళ్ మీద దేవీలాల్ కూడా తిరుగుబాటు చేశారు. ఈ గందరగోళంలోనే.. వెనుకబడిన తరగతుల వారికి రిజర్వేషన్లు కల్పించాలని చెప్పిన మండల్ కమిషన్ సిఫారసులను వీపీ సింగ్ అమలుచేశారు. అగ్ర తరగతులు, వెనుకబడిన తరగతుల మధ్య పూర్తిస్థాయి సంఘర్షణ.. మండల్- కమండల్ పోరాటం రగిలింది.


ఆపై మందిరం ఉద్యమాన్ని బీజేపీ బాహాటంగా తన చేతుల్లోకి తీసుకుంది. లాల్ కృష్ణ అద్వానీ ఆ ఉద్యమానికి సారథ్యం వహించారు. దేశవ్యాప్తంగా మద్దతు కూడగట్టే లక్ష్యంతో అద్వానీ 1990 సెప్టెంబర్ 25న సోమనాథ్ ఆలయం నుంచి అయోధ్య దిశగా రథయాత్ర ప్రారంభించారు. అక్టోబర్ 30వ తేదీ నాటికి అయోధ్య చేరుకోవాలన్నది ఆయన ఉద్దేశం. ఆ రథయాత్ర సమయంలో దేశంలోని చాలా ప్రాంతాల్లో మత ఘర్షణలు చెలరేగాయి. బీహార్‌లో నాటి ముఖ్యమంత్రి లాలుప్రసాద్ యాదవ్ అద్వానీని అరెస్ట్ చేసి, ఆయన రథయాత్రను నిలిపివేశారు. ములాయంసింగ్ ప్రభుత్వం అనేక ఆంక్షలు విధించినప్పటికీ, లక్షలాది మంది కరసేవకులు, హిందూ వలంటీర్లు అక్టోబర్ 30 న అయోధ్య చేరుకున్నారు. పోలీసులు కాల్పులు జరపటం సహా, బలప్రయోగం చేసినప్పటికీ కొంతమంది కరసేవకులు బాబ్రీ మసీదు గుమ్మటం (డోమ్) మీదకు ఎక్కగలిగారు. చివరికి పోలీసులు వారిని అదుపులోకి తెచ్చారు. పోలీసుల కాల్పుల్లో పదహారు మంది కరసేవకులు చనిపోయారు. కానీ, చాలా హిందీ వార్తా పత్రికలు వేలాది మంది కరసేవకులు చనిపోయారని, వారి రక్తంతో సరయూ నది ఎరుపెక్కిందని చెప్తూ నాటకీయ శీర్షికలతో ప్రత్యేక సంచికలను ప్రచురించాయి. దీంతో హిందువులు తీవ్ర ఆగ్రహావేశాలకు గురయ్యారు. ఈ నేపథ్యంలో 1992 డిసెంబరు 6న బాబ్రీ విధ్వంసం జరిగింది.

బీబీసీ సౌజన్యంతో ...

## ముస్లిం పర్సనల్ లా బోర్డు సంచలన నిర్ణయం

### సుప్రీం తీర్పుపై రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని నిర్ణయం

న్యూఢిల్లీ : అయోధ్య తీర్పుపై ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు (ఎఐఎంపీఎల్‌బీ) కీలక నిర్ణయం తీసుకుంది. అయోధ్యపై దేశ అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పుపై రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని ఎఐఎంపీఎల్‌బీ నిర్ణయించింది. అలాగే మసీదు కోసం కేంద్ర ప్రభుత్వం అయోధ్యలో ఇవ్వబోయే ఐదెకరాల భూమిని కూడా ముస్లిం లా బోర్డు నిరాకరించింది. తమకు ఆ భూమి అవసరం లేదని తేల్చిచెప్పింది. సుప్రీం కోర్టు తీర్పుపై సమీక్షించిన బోర్డు సభ్యులు.. తీర్పును సవాలు చేయాలని నిర్ణయించారు. ఆదివారం ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు సభ్యులు, బాబ్రీ మసీదు యాక్షన్ కమిటీ, మత పెద్దలు, అయోధ్య కేసులో ముస్లిం పక్షాలతో లక్నోలోని నద్వా కళాశాలలో సమావేశం అయ్యారు. భేటీ అనంతరం ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకున్నారు. పిటిషన్ ఎప్పుడు వేయాలనేది మాత్రం వారు వెల్లడించలేదు. వారి తరఫున న్యాయవాదులతో మాట్లాడిన అనంతరం తేదీని వెల్లడిస్తామని తెలిపారు. వీరితో భేటీలో హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కూడా పాల్గొన్నారు.







విశాఖపట్నంలోని నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న ఆయుర్వేద హాస్పటల్



తెలంగాణా గవర్నర్ తో వి.ఐ.టి. ఛాన్సలర్ డా॥జి.విశ్వనాథన్

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt. Ltd., and Printed at M/s Jagati Publications Ltd., Sakshi Press, Survey No. 766/2, Ankireddy Palem Village, Guntur Rural, 522005, Guntur Distt. A.P. and Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur Distt, Andhra Pradesh-522237. Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015/66622, Postal Regd No: GTR/84/2019-21, Cell 94406 62699, Email : rajadhanivartalu1@gmail.com